## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 17

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

25 ఏప్రిల్ 2019, 19 షఅ్బాన్ 1440, హి.ఖ, 25 షహాదత్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ يٰۤاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيْنَنَا وَبَيْنَكُمْ اَلَّا نَعْبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ شَيْـًٔا وَّلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ (آل عمران:65)

నీ విట్లనుము, ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవడు ఎవడిని అల్లాహ్‌కు తప్ప ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకు మాకు సమానముగా వర్తించు కట్టుబాటు చేసు కొందుము రండి. " **(ఆలే ఇమ్రాన్: 65)**

**అల్లాహ్ తాలా శక్తి సామర్థ్యములను వృదా చేయుటకు అనుగ్రహించలేదు. వాటిని అదుపుచేసుకొంటూ, సక్రమమైన మార్గములో ఉపయోగించడం వలనే అవి వాటి ఎదుగుదలకు మూలమగును. ఈ కారణం చేతనే ఇస్లాం ధర్మము ప్రేరేపిత శక్తిని లేదా కన్నులను తొలిగించాలని బోధించలేదు. కేవలం ఆ శక్తులను సక్రమమైన మార్గంలో ఉపయోగించుటకు, మరియు మనస్సును పరిశుద్దం చేసుకొనుటకు మార్గంను చూపెను.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ఇస్లాంలో ముసుగు:-

నేడు ముసుగుపై ఆరోపణలు చేయుచున్నారు. కాని ఇస్లామీయ ముసుగు అంటే చెరసాల కాదని, అది కేవలం పరస్త్రీ పురుషులు ఒకరినొకరు చూసుకోకుండ ఉండుటకు ఒక అడ్డుకట్ట వంటిదనే విషయాన్ని వారు అర్థం చేసుకోలేక పోయారు. ముసుగు ధరించినప్పుడే తడబాటు నుండి కాపాడ బడుదురు. నేటి సమాజంలో పర స్త్రీ పురుషులు ఎలాంటి అడ్డు, అదుపు, సమయం, సందర్భం లేకుండా కలసి మెలసి తిరిగినచో వారి మనోభావాల ప్రేరణలతో వారు ఎలా తప్పటడుగు వేయకుండా ఉంటారో ఒక న్యాయబద్ధుడు చెప్పాలి. అంతేగాకా నేటి సమాజికులలో పర స్త్రీ పురుషులు ఒకే ఇంట్లో తలుపులు మూసుకొని ఏకాంతంగా ఉన్నప్పటికి, అలా ఉండుటలో తప్పులేదని , అది కూడ ఒక సమాజ సాంప్రదాయమేనని భావించేవారిని గూర్చి నేడు మనం చూస్తున్నాము, వింటున్నాము. ఇలాంటి దుష్ఫరిణామాలను అంత మొందించుటకే ఇస్లాం ధర్మము తప్పటడుగులకు కారణమగు ఏ నడవడికకు అనుమతినివ్వలేదు. పైగా ఒక పర స్త్రీ, ఒక పరపురుషుడు ఏకాంతంలో ఉన్నప్పుడు అక్కడ మూడవ వ్యక్తిగా షైతాన్ ఉంటాడని హెచ్చరించింది. కావున అసభ్య బోధనల వలన అపవిత్ర ఫలితాలను ఎదుర్కొంటున్న యూరప్‌ను ఒక్కసారి చూడండి. కొన్ని ప్రాంతాలలో వ్యభిచారుల వలే జీవితంను కొనసాగి స్తున్నారు. ఈ దుష్ఫరిణామాలు వారి ఆయా బోధనల ఫలితాలు మాత్రమే. అందుకే ఏదేని వస్తువు ఆపహరణను గురి కాకుండా చూడాలని భావించినచో దానిని జాగ్రత పర్చుకోవాలి. అంతేగాని జాగ్రత పర్చుకోకుండా అందరు మంచివారేనని భావించినచో ఆ వస్తువు తప్పకుండా నాశనమవుతుంది. కావున పర స్త్రీ పురుషులను వేరు వేరుగా చేసి తప్పటడుగులు వేయకుండా అడ్డుకున్న ఇస్లాం బోధనలు ఎంతటి పవిత్రమైనవి. ఆ బోధనలు మానవ జీవితాన్ని క్లిష్టముగా గాని, హేవగింపుగా గాని మార్చలేదు. కాని మనం యూరప్‌లో ప్రజలు పరస్పరం చంపుకోవడంను, ఆత్మహత్యలు చేసుకోవడంను చూస్తున్నాము. ఒక సద్గుణ మహిళ కూడ వ్యభిచారి వలే జీవించుటకు గల కారణం పర స్త్రీలను చూడవచ్చునని ఇచ్చిన అనుమతి దుష్ఫరిణామమే.

### మానవ శక్తులను ఒడిసి పట్టుకొనుట, వాటిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుట:-

అల్లాహ్ తాలా శక్తి సామర్థ్యములను వృదా చేయుటకు అనుగ్రహించలేదు. వాటిని అదుపుచేసుకొంటూ, సక్రమమైన మార్గములో ఉపయోగించడం వలనే అవి వాటి ఎదుగుదలకు మూలమగును. ఈ కారణం చేతనే ఇస్లాం ధర్మము ప్రేరేపిత శక్తిని లేదా కన్నులను తొలిగించాలని బోధించలేదు. కేవలం ఆ శక్తులను సక్రమమైన మార్గంలో ఉపయోగించుటకు, మరియు మనస్సును పరిశుద్దం చేసుకొనుటకు మార్గంను చూపెను. అందుకే ఖద్ అఫ్లహల్ మోమినూన్ (అల్ మోమినూన్:2) అని బోధించెను. అదే విధముగా నిష్టాపరుని జీవిత పటమును రూపొందిస్తూ చివరికి వ ఉలాయిక హుముల్ ముఫ్లి హూన్ (బఖ్రహ్: 6) అనే ఫలితమును గూర్చి తెలిపెను. అనగా నిష్టావరతను అనుసరించువారు భవిష్యకారుణ్యతను విశ్వసించెదరు. పడుచూ నిలబడుచూ ఉన్న నమాజ్‌ను స్థిరపర్చెదరు. దేవుడు అనుగ్రహించిన దానిలో నుండి ఖర్చు చేయుదురు. ఆపదలు చుట్టు ముట్టినను అనాలోచితముగా గతంలో మరియు వర్తమాన కాలంలో అవతరించిన దైవ గ్రంథాలను వారు విశ్వసించెదరు. చివరికి వారు నమ్మకమనే స్థాయికి చేరుకుంటారు. ఇలాంటి వారు మార్గదర్శకం పొందెదరు. ముందుకు తీసుకవెళ్ళునట్టి ఒక మార్గంలో వారు నడుచుచున్నారు. ఆ మార్గం ద్వారనే మానవుడు సఫలీకృతుడగును. ఇలాంటి వారే సఫలీకృతులగుదురు, తమ జీవిత లక్ష్యమును సాధించిన వారగుదురు. మార్గ మధ్యలో వచ్చు ఆపదల నుండి వీరు రక్షించబడుదురు. అందుకే అల్లాహ్ తాలా మనకు ప్రారంభములోనే ధార్మికతను గూర్చి బోధించి, ధార్మితను అనుసరించాలని వీలునామ చేయునట్టి ఒక గ్రంథమును అందించెను.

కావున మన జమాఅత్ సభ్యులు తమలో నిష్టాపరత ఉన్నదా? లేదా? అని ప్రపంచ ఆందోళనకన్న ఎక్కువ ఆందోళనను తమలో కల్పించుకోవాలి.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

రేపు మార్చి 23వ తేది, ఈ రోజుకు మసీహ్ మౌవూద్ దినోత్సవముగా జమాఅత్‌లో గుర్తింపు గలదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించవలసిన వాగ్దాత మసీహ్, ఈ కాలపు మహ్దీ అవతరించి స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వాటిని విస్తరింపజేయుచూ, ముసల్మానులందరిని ఒకే త్రాటిపై ఏకం చేయవలసియుండెను.

మునుగుచున్న ఇస్లాం నావను రక్షించుటకు ఎవరో ఒకరు అవతరించాలని ఈ కాలము కూడ ఎదురు చూస్తుండెను. కాని గతములో మసీహ్ అవతరణ కొరకు నిరీక్షించిన, నిరీక్షిస్తున్నటువంటి అధికశాతం ముస్లిం విద్యావంతులు, దురదృష్టవశాత్తు వారు(అ) వాగ్దానం ప్రకటించిన తర్వాత వ్యతిరేకించిరి.

యక్‌సిరు స్సలీబ వ యక్తులుల్ ఖిన్‌జీర్. అనగా మసీహ్ అవతరించు సమయానికి నస్రానీయులు ఆధిపత్యంలో ఉందురు. క్రైస్తవ ఆరాధనలు ప్రాచుర్యం పొందును. కావున ఇది ఆ సమయం కాదా?. ఫాద్రిల వలన ఇస్లాంకు జరిగిన నష్టం ఆదమ్ నుండి నేటి వరకు అవతరించిన ఏ ప్రవక్త కాలంలోనైన జరిగినదా?. అన్ని దేశాలలో జాతిసమఖ్యత విచ్ఛిన్నమైనది. ముస్లిం కుటుంబాలలో నుండి ప్రతి కుటుంబములో ఒకరిద్దరు వారి కుట్రలకు బలైపోయినవారు గలరు. కావున అవతరించ వలసిన మహ్దీ సమయం క్రైస్తవ ధర్మ ఆదిపత్య కాలమేమని స్పష్టముగా అర్థమవుచున్నది.

ఒకవేళ తరువాత కాలంలో వారు చేసిన, ప్రచురించిన రచనలను వదిలి పెట్టినను మన దేశంలో సుమారుగా ప్రతి ఒక్క ముస్లిం చేతికి వారు ఒక్కొక్క పుస్తకమును అందించినారని భావించవచ్చును." ( ముస్లిం జనాభ సంఖ్య ఎంత ఉన్నదో అంతే స్థాయిలో పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయడం జరిగింది. పైగా నేడు అనేక విధాలుగా మీడియా, సామాజిక మాధ్యమాలు, ఇంటర్‌నెట్ వంటి సాధానాల ద్వారా కూడ ఈ విద్వేశమును కొనసాగిస్తూనే ఉన్నారు. క్రొత్త క్రొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు.

అనగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తల వాక్కులు సత్యములైనవి. దేవుని ఆదేశము పూర్తిగావించడినది.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 మార్చి 2019 ( 22 అమాన్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

రేపు మార్చి 23వ తేది, ఈ రోజుకు మసీహ్ మౌవూద్ దినోత్సవముగా జమాఅత్‌లో గుర్తింపు గలదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించవలసిన వాగ్దాత మసీహ్, ఈ కాలపు మహ్దీ అవతరించి స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వాటిని విస్తరింపజేయుచూ, ముసల్మానులందరిని ఒకే త్రాటిపై ఏకం చేయవలసియుండెను. అంతేగాకా ఇతర ధార్మికులందరిని కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో చేర్చవలసి యుండెను. అట్టి ప్రకటణ ఈ తేదిన ప్రకటించడం జరిగింది. అనగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం అవతరించవలసిన వాగ్దాత మసీహ్, ఈ కాలపు మహ్దీని తానేనని హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ప్రకటించిరి. ఆ తరువాత వారు (అ) బైఅత్ పర్వమును ప్రారంభించిరి. మసీహ్ మౌవూద్ అవతరణ అవసరము, ఈ కాలపు స్థితిగతులు, తమ ప్రకటన గురించి వివరించిన విషయములను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని పంక్తులలో నేనిప్పుడు ప్రస్తావింతును. వారు (అ) తమ ఒక పద్యములో ఈ విధముగా తెల్పిరి.

మునుగుచున్న ఇస్లాం నావను రక్షించుటకు ఎవరో ఒకరు అవతరించాలని ఈ కాలము కూడ ఎదురు చూస్తుండెను. కాని గతములో మసీహ్ అవతరణ కొరకు నిరీక్షించిన, నిరీక్షిస్తున్నటువంటి అధికశాతం ముస్లిం విద్యావంతులు, దురదృష్టవశాత్తు వారు(అ) వాగ్దానం ప్రకటించిన తర్వాత వ్యతిరేకించిరి. మరోవైపు అమాయక ముస్లిములకు అసత్య కథనాలు వినిపించి వారి(అ)కి, వారి(అ) జమాఅత్‌నకు విరుద్ధంగా ప్రజలను రెచ్చగొట్టడమే గాకుండా వారిని హత్య చేయుటకు ఫత్వాలు (ధార్మిక తీర్పులు) వెల్లడించిరి. నేటి వరకు ఇస్లాం మాటున అహ్మదీయులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తూ, వారిపై హింసలు, దౌర్జన్యములు చేయుచు ఎంతో దారుణంగా వారిని హతమార్చుతున్నారు, గతంలో హతమార్చారు కూడ. ఇవన్నియు ఇస్లాం మాటునే చేయుచున్నారు. ఇస్లాం వాస్తవము తెలిసిన వారు వీటిని ఎన్నడూ ఊహించ లేరు, వారు ఇటువంటి పనులు చేయుటకు ముందుకురారు. మొత్తానికి మసీహ్ మౌవూద్ కాలంనాటి పరిస్థితులను గూర్చి, వారి ఆగమనంను గూర్చి అనేక ఉపదేశములను మనము చూస్తూనే ఉంటాము.

మసీహ్ అవతరించవలసిన అవసరమేమిటి?, ఈ కాలముతో మసీహ్‌కు గల సంబంధమేమిటి? అనే విషయాలను తెలుపుచు వారిట్లనిరి. మొత్తానికి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేను అవతరించేవాడినని ఎక్కడ పేర్కొనలేదు, నేను గానిచో మరొకరైన అవతరించేవారని తెల్పినారు. వారిట్లనిరి:

ఇస్రాయీలీ, ఇస్మాయీలీ పరంపరలలో ఖిలాఫత్ విషయమును పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో స్పష్టంగా పోల్చినది. ఉదా॥ ఈ సూక్తిని గమనించగలరు.

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ

(అన్నూర్:56) వారిట్లనిరి. ఇస్రాయీలీ చివరి ఖలీఫా (ఉత్తరాధికారి) అనగా మసీహ్ నాస్రీ హ్రజత్ మూసా అలైహిస్సలాం తర్వాత 14వ శతాబ్దములో అవతరించెను. కావున అదే విధముగా ఈ సమాజములో కూడ 14వ శతాబ్దములోనే మసీహ్ అవతరించవలసి యుండెను. ఇంతే కాక దైవ స్వప్నములు తిలకించే వారు ఈ శతాబ్దమును మసీహ్ అవతరణ శతాబ్దముగా అభివర్ణించిరి. ఉదా॥ హ్రజత్ షాహ్ వలియుల్లాహ్ మొ॥, అహ్లె హదీస్ వారందరు చిన్న సంకేతములు పూర్తి అయినవి, పెద్ద పెద్ద సంకేతములు కూడ పాక్షికంగా పూర్తి అయినవని ఏకగ్రీవంగా ఒప్పుకొనిరి. కాని ఆ లక్షణాలను అర్థం చేసుకొనుటలో వారికి కొంత పొరపాటు జరిగింది. సంకేతములన్నియు పూర్తి అయినవి. అవతరించవలసిన మసీహ్

పెద్ద పెద్ద సంకేతములను గూర్చి బుఖారి షరీఫ్‌లో ఈ విధముగా తెలుపడం జరిగింది. యక్‌సిరు స్సలీబ వ యక్తులుల్ ఖిన్‌జీర్. అనగా మసీహ్ అవతరించు సమయానికి నస్రానీయులు ఆధిపత్యంలో ఉందురు. క్రైస్తవ ఆరాధనలు ప్రాచుర్యం పొందును. కావున ఇది ఆ సమయం కాదా?. ఫాద్రిల వలన ఇస్లాంకు జరిగిన నష్టం ఆదమ్ నుండి నేటి వరకు అవతరించిన ఏ ప్రవక్త కాలంలోనైన జరిగినదా?. అన్ని దేశాలలో జాతిసమఖ్యత విచ్చినమైనది. ముస్లిం కుటుంబాలలో నుండి ప్రతి కుటుంబములో ఒకరిద్దరు వారి కుట్రలకు బలైపోయినవారు గలరు. కావున అవతరించ వలసిన మహ్ది సమయం క్రైస్తవ ధర్మ ఆదిపత్య కాలమేమని స్పష్టముగా అర్థమవుచున్నది. ఇస్లాంపైన ఏదో ఒక విధముగా విషం కక్కుచూ వారు చేసిన దాడుల కన్న గొప్ప విజయం వారికి మరొకటి ఉంటుందా?. (వారు (అ) ఆంగ్లేయుల ప్రోత్సాహంతో ఎదిగినారని ఆరోపణలు చేయువారికి ఈ పదాలు సమాధానమిస్తున్నాయి. ఈ పదాలతోనే వారు (అ) ఆంగ్లేయుల రాయబారా? లేకా ఇస్లాంను రక్షించుటకు , ఇస్లాం ఔనత్యాన్ని వ్యాపింపజేయుటకు అల్లాహ్‌తాలా వైపునుండి వచ్చినవారా? అర్థమవుతుంది. ) ఏది ఏమైనప్పటికి వారిట్లనిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దారుణంగా అవమానపరుచని, దూషించని ఏదేని వ్యతిరేకుల వర్గం ఎక్కడైన మిగిలియున్నదా?. ఒకవేళ అవతరించవలసిన వారి సమయం ఇదికానిచో అతి తొందరలో అవతరించవచ్చును కదా!, చివరికి ఒక వంద సంవత్సరాల తరువాతనైన అవతరించవచ్చును కదా!, అప్పుడు వారు ప్రతి శతాబ్దపు ఆరంభములో అవతరించు ముజద్దిద్ అనబడుదురు. ఫాద్రిల దినదిన అభివృద్ధిని ఎదుర్కొను సామర్థ్యం నేటి కాలంలో ఇస్లాంకు గలదా?. అందుకే వారి ఆధిక్యత హద్దులు దాటినది, అవతరించవలసిన వారు అవతరించారు. ఇకపై వారు ఆధారాలతో దజ్జాలును అంతమొందించెదరు. ఎందుకనగా వారి హస్తములపై దజ్జాలు నాశనమగును కాని ప్రజలు కాదని హదీస్‌లలో పేర్కొనబడడం జరిగింది. కావున అదే విధముగా పూర్తి గావించబడింది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 47-48)

అనగా అవతరించవలసిన ముహమ్మదీయ మసీహ్ సాక్షాధారాలతో ఇతర ధార్మికులపై ఇస్లాం ఔనత్యాన్ని నిరూపించవలసి యుండెను. అన్ని మతాల వారు ఇస్లాం బోధనలకు సంఘీభావం తెల్పునట్లుగా ఇస్లాం బోధనలను ప్రవేశపెట్టెదరు. నేడు అహ్మదియ్యత్‌లో చేరుతున్న వేలాది ముస్లిమేతరులు వారు (అ) చూపించిన సాక్షాధారాల వలనే చేరుతున్నారు.

మరల వారు (అ) మసీహ్ మౌవూద్ అవతరణ ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ ఇలా తెల్పిరి.

“ ఒకవేళ నేల సారవంతముగా లేకున్నచో వర్షం ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేదు. పైగా అది నష్టాన్ని చేకూర్చును.” (ఒకవేళ నేల సారవంతమైనది కానిచో, బీడు భూములైనచో, బండరాళ్ళ భూములైనచో వాట వలన నష్టం వాటిల్లును.) “ అందుకే ఆకాశ తేజస్సు అవతరించినది. ఫలితముగా ప్రజల హృదయాలను ప్రకాశింపజేయ దలచినది. అందుకే దానిని స్వీకరించి, దానితో ప్రయోజనం పొందుటకు సిద్ధముగా ఉండుము.” (అనగా మీ హృదయాలను నేలగా భావించి వాటిని తెరచి ఉంచుకొనుము) “ లేనిచో నిస్సారవంతమైన నేలలో వర్షము ఎలా వృధా అగునో అది కూడ అలానే వృధా అగును. (వర్షము వలన బండరాళ్ళ భూములకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు) “కావున మీరు కూడ తేజస్సు ఉన్నప్పటికి అంధాకారములో చిక్కుకొని చీకట్లో తప్పటడుగులు వేస్తూ మిమ్ములను మీరు నాశనం చేసుకొనువారు కాకూడదు సుమా!. అల్లాహ్ తాలా మాతృమూర్తికన్న ఎక్కువగా ప్రేమించేవాడు. అతని ప్రాణులు నశించడం అతడు తట్టుకోలేడు. అందుకే అతడు మార్గదర్శకం, సన్మార్గపు మార్గాలను మీపై బహిర్గతపర్చును. కాని మీరు ఆయా మార్గాలలో పయనించుటకు వివేకంతో, మనస్సుశుద్దితో ప్రయత్నించగలరు. నేలను దున్ని సారవంతము చేయకుండా ఏ విధముగా విత్తానాలు వెదజల్లరో, అదే విధముగా కృషి, శ్రమతో మనస్సును పవిత్రం చేసుకొనక ముందే పవిత్ర విజ్ఞానం అందజాలదు. నేటి కాలంలో అల్లాహ్ తాలా తన ధర్మముపై మరియు హజ్రత్ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను ప్రదర్శించు పౌరుషంపై ఉపకారం చేస్తూ మీతో సంభోదిస్తున్న ఒక వ్యక్తిని ప్రజలను అంధాకారము నుండి ప్రకాశంవైపు అహ్వానించడం కొరకు అవతరింపజేసినాడు. ఒకవేళ నేటి కాలంలో ఇలాంటి కుట్రలు కుతంత్రాలు జరుగకుండా ఉన్నచో, లేదా ఇస్లాం ధర్మమును అంతమొందించాలని చేస్తున్న ప్రయత్నంలు చేయకున్నచో ఎలాంటి ఇబ్బంది లేకుండేది. కాని నేడు ఉత్తర దక్షిణంలు కలసి ఇస్లాం ధర్మమును అంత మొందించాలని ప్రయత్నించడాన్ని మీరు చూస్తూనే ఉన్నారు. (అనగా కుడి ఎడమల నుండి ) ఇందులో అన్ని జాతులు భాగస్వాములైనాయి.” (జాతులన్ని ఈ ప్రయత్నంలోనే, ఈ ఆవేదనలోనే మునిగి ఉన్నాయి. నేటికి కూడ ఈ విధానము ఏదో ఒక విధముగా కొనసాగుతూనే ఉంది.) మరల వారిట్లనిరి. “ ఇస్లాంకు వ్యతిరేకముగా ఆరు కోట్ల పుస్తకాలు రచనలు రచించి ముద్రించినట్లు బరాహీనే అహ్మదియ్యాలో నేను పేర్కొనట్లు నాకు గుర్తున్నది. ” (ఇది వారి (అ) కాలం నాటి విషయం. అనగా నేటి నుండి వంద సంవత్సరాలు లేదా నూట ఇరవై ఐదు సంవత్సరాల క్రితం నాటి విషయం). “ ఒకవేళ తరువాత కాలంలో వారు చేసిన, ప్రచురించిన రచనలను వదిలి పెట్టినను మన దేశంలో సుమారుగా ప్రతి ఒక్క ముస్లిం చేతికి వారు ఒక్కొక్క పుస్తకమును అందించినారని భావించవచ్చును.” ( ముస్లిం జనాభ సంఖ్య ఎంత ఉన్నదో అంతే స్థాయిలో పుస్తకాలను ముద్రించి పంపిణి చేయడం జరిగింది. పైగా నేడు అనేక విధాలుగా మీడియా, సామాజిక మాధ్యమాలు, ఇంటర్‌నెట్ వంటి సాధానాల ద్వారా కూడ ఈ విద్వేశమును కొనసాగిస్తూనే ఉన్నారు. క్రొత్త క్రొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. వారు (అ) ఇలా తెల్పినారు. వ్యతిరేకులు భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ముసల్మానుకు ఒక్కొక్క పుస్తకమును అందించినారు.) “ ఒకవేళ అల్లాహ్ తాలా పౌరుషంను ప్రదర్శించనిచో మరియు ఇన్నా లహూ లహాఫిజూన్ అనే వాగ్దానము సత్యము కానిచో నిశ్చయముగా ఇస్లాం ధర్మము నేడు ప్రపంచం నుండి కనుమరుగు అయ్యేది. పైగా దాని రూపురేఖలు అన్నియు మాయమయ్యేవి. కాని అలా జరుగలేదు. అలా ఎన్నడు జరుగదు కూడ. దేవుని తెరచాటు హస్తము ఆ ధర్మమును కాపాడుతూ వస్తుంది. ప్రజలు ముసల్మాను లనబడుచు వివాహ బంధుత్వమునకు ఇచ్చిన ప్రాధాన్యతను ఇస్లాం ధర్మమునకు ఇవ్వడం లేదు. ఈ విషయం నన్ను చాలా బాధిస్తుంది. క్రైస్తవ మహిళలు మరణించు సమయంలో క్రైస్తవ ధర్మ అభ్యున్నతికి, అభివృద్ధికి తమ సంపదనంతయు అప్పగించి మరణించినట్లు తరుచుగా మనం పత్రికలలో చదువుతూనే ఉంటాము. పైగా వారు ప్రాణాలతో ఉండగా క్రైస్తవ ధర్మ వ్యాప్తి కొరకు తమ జీవితాలను అంకితం చేయడంను కూడ మనము చూస్తూనే ఉంటాము. వేలాది క్రైస్తవ సన్యాసినులు, మిష్నరీలు ఇంటింటికీ, వీధి వీధికి తిరగడంను కూడ మనం చూస్తూనే ఉన్నాము.” క్రైస్తవ మహిళలు ప్రచారం చేస్తుంటారు). “ వారు తోచిన విధముగా ప్రజల విశ్వాసమును చూరగొంటారు.” మరల ఇట్లనిరి. “ముసల్మానులలో ఏ ఒక్కరైన చివరికి 50 రూపాయలను ఇస్లాం ధర్మ అభివృద్ధికి చెల్లునట్లుగా వీలునామ వ్రాసి మరణించినట్లుగా చూడలేదు. కాని వివాహ వేడుకలకు, ఇతర కార్యక్రమాలకు వేలాది రూపాయలను వృధా చేస్తుంటారు. అప్పులు చేసి మరి వృధాగా ఖర్చు పెడుతుంటారు. కాని ఇస్లాం కొరకు మాత్రం ఖర్చు చేయుటకు ఏమియు దొరకదు. విచారం! చాలా బాధాకరం!. ఇంతకు మించిన ముసల్మానుల దీన స్థితి మరొకటి గలదా?.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 72-74)

నేటికి ముసల్మానులలో అనేక మంది పరిస్థితి ఇలాగే ఉంది. కొన్ని ప్రాంతాలలో కొంత మార్పు వచ్చింది. కాని నేను ముందుగా తెల్పినట్లుగా ప్రపంచ వ్యవహారముల కొరకు ఖర్చు చేసిన దానిలో చివరికి 10 వంతు కూడ ఖర్చు చేయుటకు ముందుకు రావడం లేదు. ఈ స్థితి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసిన కాలం నాటిది. నేను ముందుగా

చెప్పినట్లు నేడు ముసల్మానులలో కొంత మందికి ధార్మికత వైపు మ్రొగ్గుచూపుతున్నచో అది కూడ కేవలం వారు నిజమైన ముసల్మానులుగా గుర్తింపు పొందుటకు మాత్రమే. ఈ మార్పు కలుగడం కూడ ఒక అదృష్టమే. నిజమైన ముసల్మానులుగా గుర్తించబడాలని చాలా మంది ప్రయత్నిస్తున్నారు. చాలా వరకు మస్జిద్‌లను ఆరాధనలతో నింపుచున్నారు. కాని ఇస్లాం బోధనలను వ్యాపింప జేయుటకు వారు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు. ఒకవేళ వారు ఏదేని ప్రయత్నం చేయుచున్నచో అది కేవలం ఉగ్రవాదం మాత్రమే. దాని ద్వారా వారు బలవంతముగా ఇస్లాంను వ్యాపింపజేయుటకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సంస్థలు అనేక సంఖ్యలో ఏర్పడ్డాయి. ఇవి మసీహ్ మౌవూద్ మరియు వారి జమాఅత్‌కు వ్యతిరేకముగా పని చేయుచున్నాయి. కావున ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఒకవేళ ఇస్లాం అభివృద్ధి చెంద దలచినచో అది కేవలం అల్లాహ్ తాలా అవతరింపజేసిన అవతార పురుషుని ద్వారానే సాధ్యపడును. ఇదే అల్లాహ్ తాలా సృష్టిధర్మం.

అవతరించవలసిన మసీహ్ మౌవూద్‌ను గూర్చి అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సంకేతములను గూర్చి భవిష్యవాణి చేయడం జరిగింది. అంతేగాని అవతరించవలసిన అవతార పురుషుడు ఎలాంటి సంకేతములు లేకుండా అవతరించడు. కావున ఈ విషయమును తెల్పుచూ వారిట్లనిరి.

“ రాబోవు మసీహ్ ఒక చిహ్నమేమనగా అతని కాలములో రమజాన్ మాసములో సూర్య చంద్ర గ్రహణము ఏర్పడును. అల్లాహ్ తాలా సంకేతములను హేళన చేయువారు అల్లాహ్‌ను హేళన చేయువారగుదురు. అతని ప్రకటన తర్వాత ఈ సూర్య చంద్ర గ్రహణము ఏర్పడుట అతను అసత్యుడు, మోసగాడు కాదని నిరూపించుచున్నది. ఇంతకు ముందెన్నడు ఇలా సూర్య చంద్ర గ్రహణము ఏర్పడలేదు. ఇదొక సంకేతము. దీని ద్వారా అవతార పురుషుని రాకను అల్లాహ్ తఆలా ప్రపంచమంతట ప్రకటించెను. అరబ్బులు ఈ సంకేతమును తిలకించి తమ అవగాహన ప్రకారము ఇది సరైనదే అని తెలిపిరి. మా కరపత్రములు చేరని ప్రతి చోట సూర్య చంద్ర గ్రహణములు అవతారుని రాకను ప్రకటించెను. మానవ ప్రణాళికలకతీతమైన దైవ సంకేతమిది. కావున ఏ తత్వ వేత్త అయినా సరిగా ఆలోచించినచో, శ్రద్ధ చూపినచో నిర్ణీత సమయంలో సంకేతములు బహిర్గతమైనప్పుడు అందుకు సంబంధిత వ్యక్తి ఎక్కడో ఒక చోట ఉండునని అర్థం చేసుకోగలడు. ఈ సంకేతము ఏదేని లెక్కల ప్రకారం జరగవలసినది కాదు. ఇది కేవలం ఒక వ్యక్తి మహ్దీనని ప్రకటించిన తరువాతయే బహిర్గతమగును. ఆదమ్(అ) నుండి ఈ మహ్దీ వరకు ఇటువంటి సంఘటన జరగలేదని రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెలిపిరి. ఇందుకు విరుద్ధంగా చరిత్రానుసారము ఎవరైనా నిరూపించినచో మేము ఒప్పుకొందుము.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 48-49)

మరల వారిట్లనిరి. “ఆ కాలములో తోక చుక్క వెలువడునని మరొక సంకేతముండెను. అనగా చాలా సంవత్సరాల క్రితం ఉదయించిన తోక చుక్క మరల ఉదయించును. మసీహ్ నాస్రి హయాంలో ఈ చుక్క ఉదయించెను. ఇప్పుడా చుక్క కూడ ఉదయించినది. అది యూదులకు మసీహ్ రాకను గూర్చి ఆకాశము నుండి సమాచారము నందించెను. అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను చూడగా మనకిట్లు తెలియును.

وَاِذَا الْعِشَارُ عُطِّلَتْ○وَاِذَا الْوُحُوْشُ حُشِرَتْ○وَاِذَا الْبِحَارُ سُجِّرَتْ○وَاِذَا النُّفُوْسُ زُوِّجَتْ○
وَاِذَا الْمَوْءٗدَةُ سُئِلَتْ○بِاَيِّ ذَنْۢبٍ قُتِلَتْ○وَاِذَا الصُّحُفُ نُشِرَتْ﴿۱۰﴾ (అత్తక్వీర్: )

(ఇవన్ని పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల భవిష్యవాణీలు. దీని విశ్లేషణ ఏమనగా జంతు ప్రదర్శన శాల ఏర్పాటైనవి. విద్య సర్వసాధారణమై ప్రపంచములో వ్యాపించినది. కొన్ని జాతులు కొందరు స్థానికులపై దాడులు చేసి వారిని అంతము చేసినవి. సముద్రములు కూడ కలిపివేయబడునని ప్రస్తావన గలదు. ప్రజలు కూడ కలుపబడుదురని ప్రస్తావన గలదు. నేడు సంప్రదింపుల కొరకు చాలా సులువైన సౌకర్యాలు ఏర్పడ్డాయి. నేడు ఒక క్షణంలో ప్రపంచంలో ఎక్కడివారినైన సంప్రదించవచ్చును. మరల ఆ కాలంలో స్త్రీ హింసకు గురయ్యేవారు, వారి హక్కులు నెరవేర్చేవారు కాదు. వారు హతమార్చబడేవారు. ఏ పాపము వలన నన్ను హత్య చేయుచున్నారని వారు ప్రశ్నించుదురు. పుస్తకములు ప్రచురించబడును. ప్రెస్, మీడియా వంటి వస్తువులన్ని ఈ కాలము మసీహ్ మౌవూద్ కాలమని నిరూపించుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ భవిష్యవాణీలు గలవు.) వారిట్లు తెల్పిరి. “ ఆ కాలంలో ఒంటెలు వృధాగా విడిచి పెట్టబడును. ఎంతో అత్యాధునికమైన ప్రయాణ సాధనాలు, గతంలో ప్రయాణించ బడిన వాహనాలకన్న ఎంతో గొప్పవి ఆ కాలంలో మనుగడలోకి వచ్చును. ఫలితముగా ఈ ఒంటెల ప్రయాణాలు వదిలివేయుదురు. అనగా రైలు ప్రయాణాలను గూర్చి ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఈ సూక్తులు ప్రళయకాలంను గూర్చి తెల్పుచున్నవని భావించేవారు ప్రళయకాలంలో ఒంటెలు ఎలా గర్భముతో ఉండునని ఎందుకు ఆలోచించడం లేదు. ఎందుకనగా ఇషార్ అనగా గర్భముతో ఉన్నటువంటి ఒంటెలు. ఆ కాలంలో నలువైపుల నుండి కాలువలు త్రవ్వుదురు. అనేక సంఖ్యలో పుస్తకాలు ప్రచురించబడును. మొత్తానికి ఈ సంకేతములన్నియు మసీహ్ కాలంను గూర్చియే. (మల్ఫూజాత్ సంపుటి1, పుట 49-50)

మరల వారు మరి కొన్ని సంకేతములను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి. మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎక్కడ అవతరించును?. ఇప్పుడు ప్రాంతమును గూర్చి ప్రస్తావించబడును. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా దజ్జాలు తూర్పు దిక్కున ఉద్భవించునని తెలుపడం జరిగింది. అనగా మన దేశమే అని అర్థం. కావున ఈ విషయమును గూర్చి హజజుల్ కరామ రచయిత ఈ విధముగా పేర్కొనిరి. దజ్జాలు భారతదేశంలో ఉద్భవిస్తున్నాయి. కావున మహ్దీ కూడ దజ్జాలు ఉద్భవిస్తున్న ప్రాంతంలోనే అవతరించవలసి యున్నది. ఆపై ఆ ప్రాంతము పేరును కద్‌ఆ అని కూడ పేర్కొనడం జరిగింది. అది ఖాదియాన్‌కు పర్యాయ పదం. యమన్ దేశంలో కూడ ఇలాంటి పేరు గల ఒక గ్రామము బహుశ ఉండవచ్చును. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా యమన్ హిజాజ్‌కు తూర్పు దిక్కున కాకుండ దక్షిణ వైపున ఉంటుంది. ”

మరల ఇట్లనిరి. “ఇదియే గాకుండా అల్లాహ్ తాలా నా నామమును నిర్ణయించుటలో కూడ ఒక అద్భుత సంకేతము గలదు. ఎందుకనగా గులాం అహ్మద్ ఖాదియాని అనే పేరును సంఖ్యా పరంగా చూసినచో అది పూర్తిగా 1300 సంఖ్య వచ్చును. అనగా ఈ పేరు గల ఇమాం 14వ శతాబ్దపు ప్రారంభములో అవతరించును. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ విషయమును గూర్చియే తెల్పడం జరిగింది.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 50)

మరల వారు మరికొన్ని సంకేతముల గురించి తెల్పిరి. “వివిధ రకాల ఆపదలు సంభవించును. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడును. ఆకాశ వైపరీత్యాలు అనగా కరువు, మహమ్మారి, తీవ్ర వ్యాధి రూపంలో వెలువడును. మహమ్మారి ఎంతటి భయంకరమైన వ్యాధి అనగా అది ప్రభుత్వమును కూడ అతలాకుతలం చేసింది. ఒకవేళ అది అలాగే కొనసాగినచో దేశమంతయు భీకర వినాశమును సృష్టించేది. భూమండలపు వైపరిత్యాలు అనగా యుద్ధాలు, భుకంపాలు. ఇవి దేశాన్ని పూర్తిగా అతలాకుతలం చేశాయి. అవతార పురుషుడు తనకు మద్దతుగా ఆకాశ సంకేతములు చూపుట కూడ అనివార్యము. కావున లేఖ్రామ్ సంకేతము ఏదో సాధారణ సంకేతము కానే కాదు. అది ఒక పోరుగా అనేక సంవత్సరాల వరకు కొనసాగింది. 5 సంవత్సరాల వరకు క్రమం తప్పకుండా పోరు జరుగుతూనే వచ్చింది. ఇరు పక్షాల వారు ప్రకటనలు ఇచ్చారు, ప్రాచుర్యంలోకి వచ్చారు. ఎంతటి ప్రాచుర్యమనగా దానికి ఉదాహరణ మరెక్కడ లభించదు. ఆ తరువాత చెప్పిన విధంగా ఆ సంఘటన సంభవించెను. దీనికి ఏదైనా ఉదాహరణ చూపగలరా! సర్వ ధర్మ సమ్మేళనం గురించి కూడ చాలా రోజుల క్రితమే మా వ్యాసము ఉత్తమ వ్యాసముగా నిలుచునని మా అల్లాహ్ తఆలా మాకు సమాచారము అందించెనని తెలిపినట్లు ప్రకటించిరి. ఆ మహా గొప్ప, వైభవమైన సమావేశమును

తిలకించిన వారు ఇటువంటి సమావేశములో విజయము సాధించునని ముందే చెప్పుట ఒక అపోహ లేదా ఊహ కాజాలదని గ్రహించవచ్చును. తుదకు చెప్పిన విధంగానే జరిగెను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 50-51).

ఇది వారు (అ) రచించిన "ఇస్లాం తత్వజ్ఞానం" అనే రచనను గూర్చి ఇక్కడ తెలుపడం జరిగింది. ఈ విషయమును గూర్చి ఆనాడు కలకత్తా నుండి వెలువడు ఒక వార్త పత్రిక జనరల్ వ గౌహరల్ ఆస్ఫాఈ విధముగా ప్రచురించినది. వారు ప్రచురించిన దానిలో నుండి కొంత భాగమును చదివి వినిపించెదను. వారిట్లు వ్రాసిరి. " ఒకవేళ ఈ సమావేశంలో హజ్రత్ మిర్జా సాహెబ్ గారి వ్యాసం చదివి వినిపించనిచో ముసల్మానులను ఇతర ధర్మాల వారు హేళన చేసేవారు. అవమానించేవారు. కాని దేవుని అద్భుతమైన హస్తము పవిత్ర ఇస్లాంను పడిపోకుండా నిలబెట్టినది. కాని ఈ వ్యాసం వలన ముసల్మానులకు ఎంతటి విజయం లభించినదనగా, వ్యతిరేకులు, వ్యతిరేకుల సానుభూతి పరులు కూడ నిర్మొహమాటంగా ఈ వ్యాసం అన్నిటికన్న ఉత్తమముగా ఉన్నదని స్వీకరించిరి. " (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 572).

ఇలా ప్రచురించిన వారు అహ్మదీయుడు కాదు. ఒక ముస్లిమేతరుడు, ఇతరుల ఆధారములను ప్రస్తావించుటకు పరితపించుటకు ప్రయత్నిస్తుండెను. ఇలా అనేక వార్త పత్రికలు వ్రాసినవి.

మరల వారు (అ) తామను తాము అవతార పురుషుడనని సాక్ష్యములు తెలుపుచు ఇట్లనిరి.

" నేనిప్పుడు అవతార పురుషుడనని తెలుపుటకు అనేక సాక్ష్యములు గలవు. ఒకటి అంతర సాక్ష్యములు. రెండవది బాహ్య ఆధారములు. మూడవది శతాబ్దపు చివరలో అవతరించు సంస్కర్త గురించి సరియైన హదీసు. నాలుగవది انا نحن نزلنا الذکر وانا له لحافظون (అల్ పజర్:10) ఇప్పుడు నేఒక అద్భుతమైన 5వ సంకేతమును ప్రవేశపెట్టెదను. అది నూర్ అధ్యాయములో గల ఖిలాఫత్ వాగ్దానము. ఇంతకు ముందే చెప్పినట్ల ఇందులో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

وَعَدَ اللّٰهُ الَّذِيۡنَ اٰمَنُوۡا مِنۡكُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسۡتَخۡلِفَنَّهُمۡ فِى الۡاَرۡضِ كَمَا اسۡتَخۡلَفَ الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ

(అన్నూర్ :56) ఈ సూక్తిలో ఖిలాఫత్ వాగ్దానము ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో అవతరించే ఖలీఫాలు గత పక్షముల ఖలీపాలుగా యుందురు. ఇదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మూసాతో పోల్చుచు అల్లాహ్ తఆలా ఇట్లనెను.

انا ارسلنا الیکم رسولا شاھدا علیکم کما ارسلنا الی فرعون رسولا

(అల్ ముజ్జమ్మిల్: 16) అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్తస్నా భవిష్యవాణి ప్రకారం కూడ మూస (అ) పోలికలు కల్గి ఉన్నవారే. కావున ఈ పోలికలో 'కమా' అను పదము సూచించబనట్లుగా నూర్ అధ్యాయములో కూడ 'కమా' అనే పదము సూచించబడెను. దీనితో స్పష్టంగా తెలియునదేమనగా మూసా పక్షములో ముహమ్మదీ పక్షములో గట్టి పోలిక గలదు. మూసా పక్షపు ఖలీఫాల పరంపర హజ్రత్ ఈసా అలైహిస్సలాం రాకతో ముగిసెను. హజ్రత్ మూసా అలైహిస్సలాం తర్వాత 14వ శతాబ్దములో ఈసా అవతరించిరి. ఈ పోలికను గమనించినచో కనీసం 14వ శతాబ్దములో ఒక ఖలీఫా మసీహ్ పోలికలతో అదే శక్తి, యుక్తులతో రావలసియుండెను. అతని మనసు, ఆచరణ ప్రకారము అతను నడుచుకోవలెను. కావున ఇక్కడ తెలుపదలచిన దేమనగా అల్లాహ్ తాలా ఈ విషయంలో ఇతర సాక్షాలు, ఆధారములను ప్రవేశపెట్టకున్నను ఈ పరంపరయే స్వాభావికముగా 14వ శతాబ్దములో ఈసాను పోలిన ఒక అవతారుని అవతరణను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో కోరుకుంటున్నది. అలా కానిచో ఈ పోలిక కేవలం లోపభరితముగా, వ్యర్థ ప్రాయసంగానే మిగిలిపోతుంది. కాని అల్లాహ్ తాలా కేవలం ఈ పోలికను సూచించడమే కాకుండా దానిని బలపరుస్తూ దానికి సహకరిస్తూ మూసాను పోలిన వారు మూసా కన్న ఇతర ప్రవక్తలందరి కన్న వైభవంతుడని కూడ నిరూపించి చూపెను." (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరి కన్న గొప్పవారు).

మరల వారిట్లనిరి. " హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఏ విధముగానైతే ధర్మశాస్త్ర రహితముగా అవతరించి, తౌరాత్‌ను పరిపూర్ణం చేయుటకు వచ్చెనో, అదే విధముగా ముహమ్మదీయ పరంపరకు చెందిన మసీహ్ కూడ ఎలాంటి ధర్మ శాస్త్రము లేకుండా కేవలం పవిత్ర ఖుర్ఆన్ వైభమును చాటిచెప్పుటకు అవతరించెను." ( అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను పున :ప్రారంభించుటకు, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను వ్యాపింపజేయుటకు అవతరించెను.)

" పవిత్ర ఖుర్ఆన్‌ను పరిపూర్ణం చేయుటకు వచ్చిరి. దీనికి మరోపేరే మార్గదర్శకమును పరిపూర్ణముగా వ్యాపింపజేయడం." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 9-10)

మరల వారు (అ) ఇట్లు తెల్పిరి. " మార్గదర్శకమును పరిపూర్ణముగా వ్యాపింపజేయడమను గూర్చి గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుగ్రహాలు, ధర్మము పరిపూర్ణం చేయబడినవి. ఇవి రెండు విధాలుగా చేయబడినవి. మొదటిది మార్గదర్శకమును పరిపూర్ణం చేయడం. రెండవది పరిపూర్ణం చేయబడిన మార్గదర్శకమును వ్యాపింపజేయడం. కావున మార్గదర్శకం పరిపూర్ణం చేయబడుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా అవతరించిరి. కాని పరిపూర్ణం చేయబడిన మార్గదర్శకంను వ్యాపింపజేయుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ రాకడతో పూర్తిగావలసి యుండెను. ఎందుకనగా జుమా అధ్యాయములో పేర్కొనబడినట్లుగా వ ఆఖరీన మిన్హుం అను సూక్తి హుజూర్ (స) అనుగ్రహం మరియు వారి బోధనల ద్వారా మరొక జాతి సిద్ధమవడంను గూర్చి సూచిస్తుంది. దీని ద్వార తెలియునదేమనగా వారు (స) మరోకసారి అవతరించెదరు. ఆ అవతరణ పరోక్షరూపంలో జరుగును. ఆ పరోక్ష అవతరణయే నేడు జరుగుచున్నది. కావున ఈ సమయం పరిపూర్ణమైన మార్గదర్శకంను వ్యాపింపజేయు సమయం. ఈ కారణం చేతనే ప్రచురిత అన్ని మార్గాలు సుమగమయ్యాయి. ప్రింటింగ్ ప్రెస్‌లు అధికమయ్యాయి. ప్రతి రోజు వాటిలో ఒక క్రొత్త విధానంను కనుగొనుచున్నారు. పోస్టాఫీస్, టెలిగ్రామ్, రైలు, విమానాలు, వార్త పత్రికలు మొ॥ అన్వేషణలన్నియు కలసి ప్రపంచమునంతయు ఒకే నగరంగా మార్చివేశాయి. ఈ అభివృద్ధిని కూడ వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం అభివృద్ధిగానే చెప్పుకోవచ్చును. ఎందుకనగా దీని ద్వారా వారి పరిపూర్ణమైన మార్గదర్శకం పరిపూర్ణ స్థాయిలో పూర్తి అవుచున్నది. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 9-10)

మరల ఇట్లనిరి. " ఇప్పుడు ఈ విషయాలన్నింటిని ఒకే త్రాటిపై తీసుకవచ్చి పరిశీలించినచో మేము చెప్పినదానిని కేవలం నామమాత్రముగా చూసి ఖండించుటకు అనువైనదా? లేకా ఈ అంశమును పూర్తి శ్రద్ధతో పరిశీలించాలా? మేము చేసిన వాగ్దానము ఈ శతాధ్బపు ప్రారంభమునకు అనుగుణముగా ఉన్నదా? లేదా? అని వివేకవంతులు తెల్పి చెప్పాలి. ఒకవేళ మేము రాకున్నచో ప్రతి వివేక వంతుడు, సత్యస్వభావుడు రావలసిన వారి కోసం అన్వేషించ వలసి యుండును. ఎందుకనగా శతాబ్దం ప్రారంభమైనది. పైగాఈ శతాబ్దపు 20 సంవత్సరాలు కూడ గడిచినాయి. కావున ఇంకా అందోళనతో అన్వేషించవలెను. నేటి అల్లరులు, అలజడులు గొంతెత్తి ఈ సమాజ సంస్కరణ కొరకు ఒకరు తప్పకుండా రావాలని నినాదిస్తున్నాయి. క్రైస్తవ ధర్మము స్వేచ్ఛ స్వతంత్రములను ఎంతగా వ్యాపింపజేసినదనగా వాటికి హద్దులు లేకుండా పోయాయి. దాని ప్రభావం ముసల్మాను పిల్లలపై ఎంతగా పడినదనగా వారిని చూసి ఎవరు కూడ వీరు ముసల్మాను పిల్లలని తేల్చలేరు." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 13-14)

మరల వారు (అ) సత్యాన్ని తెలుసుకోవడం కొరకు తగిన మార్గమేమిటి?. ఏ విధముగా సత్యాన్ని తెలుసుకోవాలి?. అనే అంశాలను

తెల్పుచూ ఇట్లనిరి. " మీపై సత్యాన్ని బహిర్గతం చేయమని మీరు మీ నమాజ్‌లలో అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. ఒక అసూయను, మొండితనంను ప్రక్కన పెట్టి మానవుడు స్వచ్ఛతతో సత్యము కొరకు దేవుని వైపు మ్రొగ్గినచో 40 రోజులు గడవక ముందే అతనిపై సత్యము బహిర్గతమగునని నేను విశ్వసించెదను. కాని ఈ నిబంధనలతో అల్లాహ్‌ను సత్యమును కోరువారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. ఈ విధముగా వారు తమ అవగాహన లోపంతో, మొండివైఖరితో, ఈర్ష్య అసూయలతో దేవుని అవతారున్ని వ్యతిరేకించి వారు తమ విశ్వాసాన్ని నాశనం చేసుకొంటారు. ఎందుకనగా దేవుని అవతారునిపై విశ్వాసం లేనిచో దేవుని అవతారుడు ప్రవక్తృత్వంనకు బీజం వంటివారు. కావున వారు ప్రవక్తృత్వంను కూడ వ్యతిరేకించిన వారగదురు. ప్రవక్తను వ్యతిరేకించడం అనగా దేవున్ని వ్యతిరేకించడమని అర్థం. ఈ విధముగా పూర్తిగా విశ్వాసమే నాశనమగుతుంది." (మల్ఫూజాత్ సంపుటి 4,.. పుట 16)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఉపదేశముల తరువాత నేను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు గారి కొన్ని సాక్ష్యాలను ప్రస్తావించెదను. వారు (రజి) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యత విషయంలో అనేక చోట్ల ప్రస్తావించారు. ఒకచోట వారిట్లు తెల్పిరి.

" వ్యతిరేకత అధికమైనప్పుడు జమాఅత్ కూడ అభివృద్ధి చెందుతుంది. వ్యతిరేకత అధికమైనప్పుడు దేవుని సహాయ సహకారములు కూడ అద్భుతరూపంలో బహిర్గతమవుతాయి. అందుకోసమే ఏ మిత్రుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదిలో మా ప్రాంతంలో చాలా వ్యతిరేకత ఉన్నదని విన్నవించుకున్నచో అది ఆ ప్రాంత అభివృద్ధికి సంకేతమని హుజూర్ (అ) సమాధానమిచ్చేవారు. వ్యతిరేకత ఉన్నచోట జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. ఎందుకనగా వ్యతిరేకత వలన జమాఅత్‌ను గూర్చి అవగాహన లేని ఎందరికో జమాఅత్‌ను గూర్చి తెలుస్తుంది. ఫలితముగా వారి హృదయాలలో జమాఅత్ పుస్తకాలను చదువాలనే బలమైన కోరిక కల్గుతుంది. వారు ఆ పుస్తకాలను చదువినచో సత్యము వారి హృదయాలలో నివసిస్తుంది. "

మరల ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదిలో ఒకసారి ఒక మిత్రుడు ఉపస్థితుడయ్యెను. ఆ మిత్రుడు హుజూర్ (అ) బైఅత్ చేసిరి. బైఅత్ చేసిన తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నీకు ఎవరు ప్రచారం చేశారని ప్రశ్నించిరి. అందుకు అతడు నిర్మోహమాటంగా నాకు మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరి ప్రచారం చేసెనని సమాధానమిచ్చెను." (సనా ఉల్లాహ్ అమృతసరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యతిరేకుడు.) " అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశ్చర్యముతో ఎలా? అని మరల ప్రశ్నించెను. అందుకు ఆ మిత్రుడు మరల ఇట్లు సమాధానమిచ్చెను. నేను మౌల్వీ సాహెబ్ గారి పుస్తకాలను, పత్రికలను చదువేవాడిని. వాటిలో జమాఅత్ అహ్మదియ్యను గూర్చి చాలా విద్వేష భరిత రచనలు ఉండేవి. అలా ఒకరోజు నేను ఆ జమాఅత్ పుస్తకాలను స్వయముగా చదివినచో, అందులో ఏమి వ్రాసి ఉన్నదో చూసినచో వాస్తవము తెలియునుగా అనే ఆలోచన నాకు తట్టినది. ఈ క్రమంలో నేను ఆ పుస్తకాలను చదవడం ప్రారంభించగానే నా హృదయం తెరుచుకోవడం ప్రారంభమైనది. ఫలితముగా నేను బైఅత్ చేయుటకు సిద్ధమైనాను. కావున వ్యతిరేకత వలన లభించు మొదటి ప్రయోజనం ఏమిటనగా దాని వలన దైవ సమాజానికి అభివృద్ధి చేకూరుతుంది. అనేక మందికి సన్మార్గం పొందుభాగ్యము లభిస్తుంది."

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 487)

ప్రవక్తలు ఏ విధముగా తమ వ్యతిరేకుల వ్యతిరేకతలను ఎదుర్కొంటారు? అనే విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఆధారము చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ విధముగా తెల్పిరి.

వారు ఇలా తెల్పిరి. "ఈజిప్ట్ దేశం తన కాలంలో ఎంతో అగ్రరాజ్యముగా వ్యవహరించేది. ఆ దేశ చక్రవర్తి తనను తాను ఎంతో శక్తిమంతుడిగా, పరాక్రవంతుడిగా భావించుకునేవాడు." (ఫిర్‌హౌన్ ఆ దేశ రాజు) " అలాంటి చక్రవర్తి ముందు హజ్రత్ మూసా అలైహిస్సలాంకు ఎలాంటి ప్రాముఖ్యత లభించేది కాదు. అయినా కూడ హజ్రత్ మూసా (అ) ఆ చక్రవర్తి వద్దకు వెళ్ళినప్పుడు ఆ చక్రవర్తి హజ్రత్ మూసా (అ)ను భయభ్రాంతులకు గురి చేసెను. వారి (అ)ని వారి జాతి వారిని సర్వనాశనం చేయుదునని హెచ్చరించెను. అంతేగాకా ఒకవేళ నీవు ప్రక్కకు తప్పుకొననిచో నిన్ను, నీ జాతిని అంతం చేస్తానని ప్రగల్భాలు పలికెను. అయినా కూడ హజ్రత్ మూసా అలైహిస్సలాం ఏ మాత్రం భయపడలేదు. పైగా దైవం నాకు అందించిన సందేశమును నేను తప్పకుండా ప్రపంచానికి అందజేయుదునని, ప్రపంచములోని ఏ శక్తి కూడ నన్ను నా ఈ కర్తవ్యం నుండి దూరం చేయలేదని ప్రకటించిరి." మరల ఇట్లనిరి. " ఇదే పరిస్థితి హజ్రత్ ఈసా అలైహిస్సలాం గారిది. ఇదే పరిస్థితి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది. ఇదే పరిస్థితి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిది. జాతులన్ని వారి (అ)ని వ్యతిరేకిస్తుండెను. ప్రభుత్వాలు కూడ ఒక విధముగా వారి (అ)ని వ్యతిరేకిస్తుండెను. మొత్తానికి ఈ ప్రళయకాలంలో కూడ ఇందులో ఎలాంటి మార్పు లేకుండెను." ( అనగా వ్యతిరేకతలో ఏ మాత్రం తగ్గింపు లేకుండెను.)" మొత్తానికి జాతులన్ని వారి(అ)ని వ్యతిరేకించుచుండెను. ఇతర ధర్మాల ధార్మిక కర్తలు కూడ వారి(అ)ని వ్యతిరేకిస్తుండెను. మౌల్వీలు వారి(అ)ని వ్యతిరేకిస్తుండిరి. పీఠాధిపతులు కూడ వారిని వ్యతిరేకిస్తుండిరి. ప్రజలు కూడ వారి(అ)ను వ్యతిరేకిస్తుండిరి. ధనికులు, పేదవారు అందరు వారిని వ్యతిరేకిస్తుండిరి. మొత్తానికి నలువైపుల నుండి వ్యతిరేకతలతో కూడిన తూఫాన్ వీస్తుండెను. అనేక మంది ప్రజలు వారి(అ) మిత్రులుగా వారి వద్దకు వచ్చి మీరు మీ వాగ్దానంలో ఫలాన ఫలాన విషయాలను తొలిగించదని సలహాలిచ్చిరి. కొందరు ఏకముగా మీరు ఫలాన ఫలాన విషయాలను తొలిగించినచో అందరు మీ జమాఅత్‌లో చేరెదరని కూడ సూచనలు ఇచ్చిరి. కాని వారు (అ) వారిలో ఏ ఒక్కరి సూచనలను పట్టించుకోలేదు. పైగా వారు (అ) తమ ప్రకటణలను పదే పదే ప్రజల ముందు ప్రస్తావించేవారు. ఫలితముగా అల్లరులు ప్రారంభమయ్యెను. పోరాటములు సాగెను. హత్యలు చేయడం ప్రారంభించిరి. ఇన్ని రకాల కష్టాలు ఎదురైనను వారు ఒక ప్రపంచమును భాహ్యాముగా ఎదుర్కొను శక్తి సామర్థ్యములను కలిగి లేకున్నను వారు (అ) తమ వ్యతిరేకులను ఎదుర్కొంటునే వచ్చారు. నాకు కూడ చాలా బాగా గుర్తున్నది." హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా వ్రాసారు. "నేను అనేక సందర్భాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం






తెల్పుచుండగా విన్న అంశమేమనగా, ప్రవక్త ఉదాహరణ ఎలా ఉ ండుననగా, ఒక గ్రామములో ఒక మతిస్థిమితం లేని మహిళ ఉండేది. అవే బయటికి ఎప్పుడు వచ్చినను చిన్న చిన్న బాలలు ఆమేను ఏడిపించేవారు. ఆమే పట్ల హేళనగా ప్రవర్తించేవారు. ఆమేను పదే పదే ఇబ్బందికి గురి చేసేవారు. అందుకు ఆ మహిళ కూడ వారిని ఎదుర్కొనుటకు వారిని దూషించెది, వారిని శపించేది. చివరికి ఒక రోజు గ్రామస్థులు ఈ మహిళ బాధుతురాలని, వారి పిల్లలు అనవసరముగా ఆ మహిళను ఏడిపిస్తున్నారని, అందుకు ఆ పీడిత మహిళ వారిని శపిస్తుందని గ్రహించి, ఆ శాపం ఏదో ఒకరోజు ఏదో ఒక విధముగా ఒక సమస్యగా ఎదురవుతుందని భీతిల్లి తమ పిల్లలను ఆ మహిళకు దూరం ఉంచాలని, అందుకోసం పిల్లలందరిని గృహాలలో నిర్భందించాలని, వారిని బయటికి వెళ్ళనీయ కూడదని నిర్ణయించుకొనిరి. కావున ఈ క్రమంలోనే మరుసటి రోజు వారందరు తమ పిల్లలను ఇంట్లో నుండి బయటికి వెళ్ళకూడదని హెచ్చరించి, పైగా వారు బయటికి వెళ్ళకుండా ఉండుటకు ముఖ ద్వారమునకు గొలుసులను భిగించిరి. ఉదయం వేళ కాగానే ఆ మతిస్థిమితం లేని మహిళ అలవాటు ప్రకారం ఇంట్లో నుండి బయటికి వచ్చి కొంత సమయం వరకు కొన్ని వీధులలో మరి కొంత సమయం వరకు మరి కొన్ని వీధులలో తిరుగుచుండేది. ఇలా తిరిగినను ఆ మహిళకు పిల్లలు ఎవరు కనబడలేదు. గతంలో కొందరు పిల్లలు ఆమే చీర చెంగును పట్టుకునే వారు, మరి కొందరు అమేను గిచ్చేవారు. మరి కొందరు ఆ మహిళలను అటు ఇటు నెట్టేవారు, మరి కొందరు ఆ మహిళ చేతులను పట్టుకునేవారు. కొందరు ఆమేతో పరిహసించేవారు. కాని నేడు ఆ మహిళకు ఏ ఒక్కరు కూడ కనబడలేదు. మధ్యాహ్నం వరకు అలా తిరిగినను ఎవరు కూడ వారి ఇంట్లో నుండి బయటికి రావడం కనబడలేదు. అప్పుడు ఆ మహిళ వారి తల్లిదండ్రుల పని స్థావరాలకు వెళ్ళి ఈ రోజు మీ ఇల్లు కూలిపోయినదా?, పిల్లలు చనిపోయారా? చివరికి ఏమైంది, మీ పిల్లలు ఎందుకు కనిపించడం లేదు? అని అడుగడం ప్రారంభించినది. అలా ఒక్కొక్కరి వద్దకు వెళ్ళి ఇలా ప్రశ్నించడంతో అందరు పిల్లలను వదిలినను ఈ మహిళ శపిస్తుంది, పిల్లలను దాచిపెట్టినను శపిస్తుందని భావించి పిల్లలను విడిచి పెట్టడమే ఉత్తమం, వారిని ఎందుకు బంధించాలని భావించిరి. వారు (అ) ఈ కథనమును తెల్పుచూ ఇట్లనిరి. ప్రవక్తల స్థితి కూడ ఇలానే ఉంటుంది. ప్రపంచీకులు వారిని ఇబ్బందులకు గురి చేస్తారు, బాధిస్తారు, వారిపై దౌర్జన్యం చేస్తారు. వారి జీవితం కష్టమయమగునట్లుగా వారుపై దౌర్జన్యం చేయుదురు. ఫలితముగా ఒక వర్గం వారికి ప్రజలు వీరిని ఇబ్బందులకు గురి చేయుచున్నారు. వారు అలా చేయకూడదు అనే భావన వారిలో కల్గుతుంది. కాని వారు కూడ ప్రపంచమును వీడలేరు. ప్రపంచీకులు వారిని వ్యతిరేకించినచో వీరే స్వయముగా ప్రపంచీకులను ఉత్సాహపర్చుదురు. తద్వారా ప్రపంచం వారి వైపు ఆసక్తి కనబర్చి వారి మాటలను శ్రద్ధగా వినునని భావించెదరు. " (ఖుత్బాతే మహమూద్ సంపుటి 24, పుట 272-274)

వారు ఏదో ఒకరకముగా ఆసక్తి కనబర్చాలని కోరుకుంటారు. ఎందుకనగా వ్యతిరేకులలో కూడ కొందరు సహృదయులు ఉంటారు.

మరల వారిట్లు తెల్పిరి. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యుక్తవయస్సులో ఉండగా స్నేహితుడైన మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ వారి(అ)తో సత్సంబంధీకుడిగా ఉండేవారు. ఎల్లప్పుడు వారి వ్యాసములను పొగుడేవారు. వారు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మసీహ్ మౌవూద్‌నని ప్రకటన చేయగానే , నేనే ఈ వ్యక్తిని గౌరవనీయుడిని చేశాను. కావున నేనే ఇతనిని నాశనం చేయుదునని కంకణం కట్టుకొనెను. ఆ సమయంలో మహమ్మద్ హుస్సేన్ వంటి ప్రభావశీలురు ఒకరిని గూర్చి నేనే అతనిని నాశనం చేయుదును అని ప్రకటించునని ఎవరు ఊహించగలరు?. అయినా కూడ ప్రత్యర్ధి నాశనం కాలేదు." (వాస్తవానికి వారు చాలా ప్రభావశీలురు, తలుచుకున్నచో అలా చేసేవారు కాని చేయలేక పోయారు).

తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులు కూడ ప్రకటనలు చేసిరి. కొందరు ఏకముగా ఈ వ్యక్తి ఒక వ్యాపారమును ప్రారంభించినాడని, కావున ఇతని పట్ల ఎవరు కూడ ఆసక్తి కనబర్చకూడదని పత్రికలలో ప్రకటనలు కూడ చేసినారు. ఇలా వారి(అ)ని ప్రపంచములో అపఖ్యాతికి గురి చేయుటకు ప్రయత్నించిరి. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెల్పిరి. మరల నాకు గుర్తున్న విషయమేమనగా పూర్వ కాలంలో భూస్వాములలో ఇళ్లలో పనిచేసేవారు. అలాంటి వారు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంట్లో పని చేయుటకు నిరాకరించేవారు. (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంట్లో పని చేసే పనివారు కూడ పని చేయుటకు నిరాకరించేవారు). వాస్తవానికి మా బంధుమిత్రువులే ఇందుకు కారకులు. మొత్తానికి పరులు, తమవారు ఇరువురు కలసి వారి(అ)ని అంతమొందించాలని, నాశనం చేయాలని ప్రయత్నించారు. (అల్ ఫజల్ 13, నవంబర్ 1940, పుట 2-3, సంపుటి 28, సంఖ్య 258)

కాని చివరికి ఏమైంది. నేడు వారి పేరు ప్రపంచములోని 212 దేశాలలో మారుమ్రోగుచున్నది. ఇది వారి సత్యత కానిచో మరేమిటి?.

మరల వారొక సత్య నిదర్శనమును గూర్చి ప్రస్తావించుతూ ఇట్లు తెల్పిరి. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను మన మధ్యలో అవతరింపజేసెను. వారి వ్యక్తిత్వం మన కోసం ఒక తెరవబడిన నిదర్శనం వంటింది. వారి (అ) వద్ద కూర్చున్న ప్రతి వ్యక్తికి పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత కనిపించేది. వారిని ఇస్లాం నుండి దూరం చేయు ఏ కారణం కనిపించేది కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై కరం దీన్ యొక్క వ్యాజ్యము మోపబడినప్పుడు న్యాయమూర్తి హైందవుడు. ఆర్యులు ఆ న్యాయమూర్తిని మభ్యపెట్టి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంకు ఏంతో కొంతైన శిక్షను విధించాలని సూచించిరి. అందుకు అతడు అలాగే శిక్షించెదనని వాగ్దానము కూడ చేసెను. ఖ్వాజా కమాలోద్దీన్ గారు ఈ విషయం తెలియగానే భయభ్రాంతులకు గురైనారు. వ్యాజ్యము సందర్భమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో బస చేయుచుండిరి. కావున వెంటనే వారు (రజి) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వెళ్ళి ఈ విషయాన్ని తెల్పుచూ చాలా ఆందోళనకరమైన విషయమని తెల్పిరి. ఆర్యులు న్యాయమూర్తితో ఎంతో కొంత శిక్ష విధించాలని వాగ్దానం తీసుకున్నారని తెల్పిరి. ఆ సమయంలో హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం పడుకొని ఉండిరి. వెంటనే వారు లేచి కూర్చొని ఇట్లనిరి. ఖ్వాజా గారు! దేవుని సింహంపై ఎవరు చెయ్యి వేయుటకు ప్రయత్నించెదరు?. నేను దేవుని సింహాన్ని, అతడు నాపై చెయ్యి వేసి చూడని, చివరికి అలాగే జరిగింది." మరల ఇట్లనిరి. " ఇద్దరు

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)***

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

న్యాయమూర్తులున్నారు. ఒకరి తరువాత మరొకరి ముందు ఈ వ్యాజ్యము ప్రవేశపెట్టబడింది. వారి ఇరువురికి చాలా కఠినమైన శిక్షలు విధించబడ్డాయి." (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను శిక్షించాలని ప్రయత్నించిన ఇద్దరు న్యాయమూర్తులకు దేవుని వైపు నుండి శిక్షలు పడినవి.) " వారిలో ఒకరు పదవి నుండి తప్పించబడగా, మరొకరి కుమారుడు నదిలో మునిగి మృతి చెందెను. అతడు ఆ బాధలోనే మతిస్థిమితంను కోల్పోయెను. ఈ ఘటన అతనిపై ఎంతటి ప్రభావంన చూపినదనగా, ఒక సారి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) దిల్లికి ప్రయాణించుచుండిరి. అతడు లుధియాన స్టేషన్‌లో నాకు తారసపడెను. ఎంతో బాధతో నాకు సహనం లభించాలని దేవునితో దుఆ చేయమని వేడుకొనెను. నేను చాలా పెద్ద పెద్ద తప్పులు చేశాను. కావున నేను పిచ్చివాడిని అవుతాననే భయం నన్ను పట్టుకున్నది. నాకు ఒక కుమారుడు ఉన్నాడు." ( ఒక కుమారుడు నదిలో మునిగి మరణించెను, మరొక కుమారుడు బ్రతికియుండెను. ) అల్లాహ్ తాలా అతనిని నన్ను వినాశం నుండి రక్షించును గాకా!. మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాక్కు నెరవేరింది. దేవుని సింహంపై ఎవరు చేయి వేయగలరు. ఆర్యులకు వారి పన్నాగంలో అపజయం చేకూరింది. (తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 359)

మరల వారిట్లు వ్రాసిరి. " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలం నాటి ఒక విశ్వాస భరిత ఘటన ఇది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక మిత్రుడు ఉండెను. అతడు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీకి కూడ మిత్రుడే. అతని పేరు నిజామొద్దీన్. అతడు ఏడు సార్లు హజ్‌యాత్ర చేసెను. అతడు చాలా హాస్యప్రదమైన, చిరునవ్వు చిందించూ స్వభావం గలవాడు. అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీతో కూడ మిత్రుత్వంను కల్గి యున్నాడు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతార పురుషుడనని ప్రకటణ చేసిన సమయంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ హుజూర్ (అ)కు వ్యతిరేకముగా అవిశ్వాస ప్రకటణ చేసెను. ఫలితముగా నిజామొద్దీన్‌కు చాలా బాధ కల్గింది. ఎందుకనగా వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్రతపై చాలా నమ్మకం ఉండేది. వారు లుధియానలో ఉండేవారు. వ్యతిరేకులలో ఎవరైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గూర్చి చులకనగా మాట్లాడినచో వీరు వారితో తగువులాడేవారు. ఆపై మీరు ముందుగా హజ్రత్ మిర్జా గారి వద్దకు వెళ్ళి వారి జీవితంను చూడండి వారు చాలా పవిత్రమైన వారని, నేను కూడ వారి వద్ద ఉండి చూశాను. వారికి పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏదేని ఒక సూక్తిని ఎవరైన విశ్లేషిస్తూ నచ్చజెప్పినచో దానిని తప్పకుండా వారు విశ్వసించెదరు. వారు ఏ మాత్రం మోసం చేయరని వాదించేవారు. అంతేగాకా ఒకవేళ వారికి ఎవరైన పవిత్ర ఖుర్ఆన్ ద్వారా వారి వాగ్దానం తప్పు అని నిరూపించినచో వారు(అ) తప్పకుండా తమ తప్పును ఒప్పుకుంటారు అని అనేక సార్లు వారు ఈ విషయంలో ఇతరులతో వాదించేవారు. మరల నేను ఖాదియాన్‌కు వెళ్ళిన తరువాత వారు (అ) ఎలా తమ వాగ్దనం నుండి వెనకకు త్రప్పుకొనరో చూస్తాను అని అనేవాడు. అంతేగాకా నేను పవిత్ర ఖుర్ఆన్‌ను వారి ముందు తెరచి, హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశమునకు సజీవంగా వెళ్ళిన సూక్తి చదువి వినిపించినచో వారు వెంటనే విశ్వసించెదరు. వారు ఖుర్ఆన్ వాక్కులను విన్న తరువాత ఎలాంటి వాదనలు చేయరని నాకు నమ్మకం గలదని ప్రచారం చేసేవారు. చివరికి ఒక రోజు వారికి ఆలోచన వచ్చినది. లుధియాన నుండి ఖాదియాన్‌కు చేరుకొనిరి. వారు వచ్చి రావడంతోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మీరు ఇస్లాంను వీడినారని, పవిత్ర ఖుర్ఆనును నిరాకరిస్తున్నారని విన్నాను అని సంభాషణలు ప్రారంభించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేను ఖుర్ఆన్‌ను పూర్తిగా విశ్వసిస్తున్నాను, ఇస్లాం నాధర్మము అని సమాధానమిచ్చిరి. అందుకు అతడు అల్ హందులిల్లాహ్ అని పలికి, నేను కూడ ప్రజలతో మీరు ఖుర్ఆన్‌ను ఎన్నడు వీడరని వాదిస్తు వస్తున్నానని సమాధానమిచ్చెను. అప్పుడు అతడు మరల ఒకవేళ నేను పవిత్ర ఖుర్ఆన్ నుండి వందల సంఖ్యలో హజ్రత్ ఈసా అలైహిస్సలాం సజీవంగా ఆకాశంపైకి వెళ్ళినాడని నిరూపించినచో మీరు విశ్వసించెదరా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వందల సూక్తులు అవసరం లేదు, కేవలం ఒక సూక్తిని చూపించినను నేను విశ్వసించెదనని సమాధానమిచ్చిరి. అప్పుడు అతడు మరల అల్ హందులిల్లాహ్ అని పలుకుచూ, మిర్జా గారిని నమ్మించడం పెద్ద సమస్యకాదని నేను ప్రజలతో వాదిస్తున్నాను అయినా కూడ వారు అనవసరముగా ఆందోళన చెందుతున్నారని తన మనస్సులో ఉన్న మాటను బయటపెట్టెను.

మరల నిజామొద్దీన్ గారిట్లనిరి. ఒకవేళ నేను వేలలో కాకుండా వందల సంఖ్యలో మసీహ్ సజీవంగా ఉన్నాడని నిరూపించినచో మీరు విశ్వసించెదరా? అని మరల ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానమిచ్చిరి. వందల సంఖ్యలో అవసరం లేదు కేవలం ఒక్క సూక్తిని చూపించినను నేను విశ్వసించెదనని నేను ముందే చెప్పాను కదా!. ఏ విధముగానైతే పవిత్ర ఖుర్ఆన్ వంద సూక్తులను ఆచరించడం ముఖ్యమో అదే విధముగా ఒక్క పదమును కూడ ఆచరించడం తప్పనిసరియే. ఇక్కడ ఒక్కటి లేదా వంద అనే సంఖ్య ముఖ్యము కాదు. అందుకు మరల నిజామొద్దీన్ గారు ఒకవేళ వంద కాకుండా 50 సూక్తులను చూపించినచో మీరు (అ) తమ వాగ్దానము ప్రకారం నా మాటను వినగలరా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేను ముందే చెప్పాను కదా! ఒక సూక్తినైన చూపండి నేను విశ్వసించుటకు సిద్ధముగా ఉన్నానని సమాధానమిచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇంత నమ్మకముగా సమాధానమివ్వడం వలన అతనిలో ఆందోళన ప్రారంభమయ్యెను. బహుశా ఖుర్ఆన్‌లో ఇన్ని సూక్తులు లేవని అతనిలో అనుమానం కలిగెను. అందుకే చివరికి ఒకవేళ నేను పది సూక్తులను చూపించినచో మీరు తప్పకుండా విశ్వసించగలరా!. అని మరల అడిగెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిరునవ్వు చిందిస్తూ, నేను నా మొదటి మాటకే కట్టుబడి యున్నాను. మీరు ఒకే ఒక్క సూక్తిని చూపించండి అని మరల సమాధానమిచ్చిరి. అప్పుడు అతడు సరే నేను వెళ్ళి నాలుగు ఐదు రోజులలో తిరిగి వచ్చెదను. మీకు ఖుర్ఆన్ నుండి ఆ సూక్తులను చూపించెదను అని చెప్పి వెళ్ళిపోయెను. ఆ సమయంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ లాహోర్‌లో ఉండెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ కూడ అక్కడే ఉన్నారు. ఆ కాలంలో మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీతో వాదోపవాదనలు చేయుటకు నిబంధనలను రూపకల్పన చేయసాగిరి. అందుకని వారు పరస్పరం ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాసుకోనసాగిరి. వాదొపవాదనల అంశం "మసీహ్ మరణం". ఈ క్రమంలోనే మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఖుర్ఆన్ యొక్క విశ్లేషణ హదీస్‌లు కావున హదీస్‌ల ద్వారా నిరూపితమైన విషయమును ఖుర్ఆన్ విషయముగానే భావించి, హదీస్‌ల ప్రకారంగా మసీహ్ మరణం మరియు సజీవనం గూర్చి చర్చించాలని కోరుచుండెను. హజ్రత్ మౌల్వీ సాహెబ్ (రజి) మాత్రం పవిత్ర ఖుర్ఆన్‌కు హదీస్‌లపై ప్రాధాన్యత గలదని, అందుకే పవిత్ర ఖుర్ఆన్ ద్వారనే తమ వాదనను నిరూపించవలెనని వివరించుచుండిరి. ఈ విషయంపై చాలా రోజుల వరకు చర్చలు జరిగినవి. చర్చను ముగించుటకు, ఏదో ఒక విధముగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీతో చర్చించాలనే ఉద్దేశంతో హజ్రత్ మౌల్వీ సాహెబ్ (రజి) గారు వారి అనేక విషయాలను అంగీకరిస్తూ వచ్చుచుండిరి. మరోవైపు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ నేను అంగీకరింపజేయాలని చూసిన నిబంధనలన్ని అంగీకరిస్తున్నారని సంతోష పడసాగెను.

ఈ క్రమంలోనే మియాం నిజామొద్దీన్ అక్కడికి చేరుకొనెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నుండి అనుమతి తీసుకొని అక్కడి నుండి బయలుదేరి నేరుగా వారి వద్దకు చేరుకొని, ముహమ్మద్ హుస్సేన్

బటాల్వీతో ఇకపై మీరు అన్ని రకాల వాదోపవాదనలను ముగించండి, నేను ఇప్పుడే మిర్జా గారిని కలిసి వస్తున్నాను. వారు పూర్తిగా ప్రాయశ్చిత్తం చేయుటకు సిద్ధముగా ఉన్నారు, నేను నీకు కూడ మిత్రుడను, మిర్జా గారికి కూడ మిత్రుడను. అందుకే మీ ఈ విభేదాల వలన నాకు చాలా బాధ కల్గుతుంది. మిర్జా గారు స్వభావరీత్యా మంచివారనే విషయం కూడ నాకు తెలుసు. అందుకే నేను వారి వద్దకు వెళ్ళాను. హజ్రత్ మసీహ్ సజీవముగా ఆకాశంపైకి వెళ్ళినాడని పవిత్ర ఖుర్‌ఆన్ నుండి 10 సూక్తులను చూపినచో మిర్జా గారు మసీహ్ సజీవంగానే యున్నాడని విశ్వసించునని వాగ్దానం చేసియున్నాడు. కావున మీరు నాకు అలాంటి 10 సూక్తులను చూపించండి అని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని అడుగెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా వ్రాసిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ చాలా కోపగ్రస్తుడు. తొందర పాటు చాలా ఉంటుంది. అతడు మియాఁ నిజామొద్దీన్‌తో దుష్టుడా! నీవు నా కష్టానంత వృధా చేసినావు. నేను రెండు నెలలుగా వాదనలు చేస్తూ ఎంతో కష్టముగా వారిని హదీస్‌లతో చర్చించాలని ఒప్పించాను. కాని నీవు ఒక్కసారిగా వారిని మరల ఖుర్‌ఆన్ వైపుకు తీసుకవచ్చావు అని దూషించ సాగెను. అందుకు మియాఁ నిజామొద్దీన్ ఆశ్చర్యముతో అయితే నీ వద్ద పది సూక్తులు కూడ లేవా? అని ప్రశ్నించెను. అప్పుడు బటాల్వీ గారు ఓ మూర్ఖుడా! ఖుర్‌ఆన్ గురించి నీకు ఏమి తెలుసునని మాట్లాడుచున్నావు అని మందలించగా, అప్పుడు మియాఁ నిజామొద్దీన్ గారు అలాగా! అయితే ఖుర్‌ఆన్ ఎవరి వైపు ఉ ందునో నేను కూడ వారి వైపే ఉండెదని సమాధానమిచ్చి అక్కడి నుండి నేరుగా ఖాదియాన్‌కు చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తములపై బైఅత్ చేసినారు. ఇలా వారి బైఅత్ పర్వం కొనసాగింది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పవిత్ర ఖుర్‌ఆన్‌పై ఎంతటి నమ్మకం గలదో చూడండి. పవిత్ర ఖుర్‌ఆన్ వారికి వ్యతిరేకముగా లేదని వారు ఎంత విశ్వసనీయముగా తెల్పినారో చూడండి. అంతమాత్రమున పవిత్ర ఖుర్‌ఆన్‌తో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక ప్రత్యేక అనుబంధము ఉన్నదని కాదు. లేదా జమాఅత్ అహ్మదియ్యతో ఒక ప్రత్యేక అనుబంధము ఉన్నదని కాదు. ఖుర్‌ఆన్ కేవలం సత్యమార్గమును చూపును. సత్యముపై నడుచువారికి అండగా నిలుచును. తాను సత్యముపై ఉన్నానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పూర్తి నమ్మకముండెను. అందుకోసమే ఖుర్‌ఆన్ కూడ వారి పక్షముగా నిలిచెను. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒకవేళ నేను చేసిన ఏ వాగ్దానమైన ఖుర్‌ఆన్‌కు భిన్నముగా ఉన్నచో దానిని నేను ఒక చెత్త కాగితంగా భావించెదనని తెల్పిరి. అంతమాత్రమున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ వాగ్దానముల పట్ల ఎక్కడో అనుమానం ఉన్నదని అర్థం కాదు. ఖుర్‌ఆన్ తనకు తోడుగా ఉండుననే నమ్మకం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ముందు నుండే గలదు. ఈ నమ్మకమే నేడు మనకు ప్రపంచములో విజయమును చేకూర్చుతున్నది. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 13, పుట 416-418)

నేడు కూడ మన విజయాలకు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేయుటకు ఈ ఖుర్‌ఆన్ ఒక్కటే మనకు ఆధారము. నిశ్చయముగా ఈ ఖుర్‌ఆన్ మనకు తోడుగా ఉంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" నిశ్చయముగా తెల్పునదేమనగా దేవుని వాగ్దానములు సత్యమైనవి. అతడు తన వాగ్దానముల ప్రకారం ప్రపంచంలో ఒక బయపెట్టు వానిని పంపెను. కాని ప్రపంచీకులు అతనిని స్వీకరించలేదు. కాని అల్లాహ్ తాలా అతనిని తప్పకుండా స్వీకరించును. మరియు పెద్ద పెద్ద నిదర్శనముల ద్వారా అతని సత్యతను బహిర్గతం చేయును. మరల నేను సత్యమును తెల్పుచున్నాను. నేను దేవుని వాగ్దానముల ప్రకారమే మసీహ్ మౌవూద్‌గా అవతరించ బడ్డాను. ఇష్టమొచ్చినచో స్వీకరించుము. లేనిచో తిరస్కరించుము. కాని మీరు రద్దుచేసినంత మాత్రమున నాకేలాంటి నష్టము వాటిల్లదు. దేవుడు నిర్ణయించుకున్నది తప్పక పూర్తి అగును. ఎందుకనగా అల్లాహ్ ముందుగానే బరాహీనే అహ్మదియ్యలో ఇలా తెలిపెను. సదకల్లాహు వ రసూలుహు వ కాన వాదన్ మఫ్ఊలా " (మల్ఫూజాత్ సంపుటి1, పుట 206).

అనగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తల వాక్కులు సత్యములైనవి. దేవుని ఆదేశము పూర్తిగావించడినది.

గత శుక్రవారము న్యూజిల్యాండ్‌లో సంభవించిన సంఘటన గురించి కొన్ని విషయములు నేనిప్పుడు చెప్పదలచితిని. గత శుక్రవారమే చెప్పవలసి యున్నను ముగింపులో ఈ విషయము గుర్తుకు రాలేదు. కావున అనంతరం నేను ఒక పత్రికా ప్రకటన జారీ చేయించితిని. ఇందులో జమాఅత్ తరపున విచారము వ్యక్తము చేయబడెను. ఎందరో అమాయకులు, నిరపరాధులు, పిల్లలు మతము పేరున ప్రాణాలు కోల్పోయిరి, అమరులైరి. అల్లాహ్ తఆలా వారందరిని కరుణించుగాక! వారి కుటుంబీకులకు సహనము కలిగించుగాక!

ఈ సందర్భములోనే మరి కొన్ని విషయములు చోటు చేసుకున్నాయి. కావున వెంటనే ఈ విషయంను గూర్చి చర్చించక పోవడం లాభదాయకముగా నిలిచింది. అదేమనగా న్యూజిల్యాండ్ ప్రభుత్వము, ప్రత్యేకంగా ప్రధానమంత్రి గారు చూపిన ప్రగాఢ సానుభూతి, ప్రభుత్వం నెరవేర్చిన బాధ్యతలు సాటిలేని విధముగా ఎంతో ఆదర్శవంతముగా గలవు. ప్రభుత్వ హక్కులను చెల్లించిరి. ముస్లిం ప్రభుత్వములు కూడ దీనితో గుణపాఠము నేర్చుకుంటే బాగుండును. మత పరమైన ద్వేషమును అంతమొందించుటలో తమ బాధ్యతలను నిర్వర్తించుదురు గాక! అక్కడి ప్రజలు కూడ పూర్తిగా సహకరించారు. ఈ రోజు జుమా అయినందున ముసల్మానులతో ఐకమత్యముగా ఉన్నామని తెల్పుటకు జమా సమయంలో టెలివిజన్ మరియు రేడియోలో అజాన్‌ను ప్రసారం చేయుదుమని ప్రకటించినట్లు కూడ తెలిసింది. ముస్లిమేతర మహిళలు, క్రైస్తవ మహిళలు ముస్లిం మహిళలకు అనుకూలముగా ఉన్నామని చాటి చెప్పుటకు తలపై దుపట్ట లేదా ముసుగును ధరించెదమని ప్రకటించినట్లు కూడ తెలిసింది. అల్లాహ్ తఆలా వారి ఈ పుణ్యములను ఆమోదించుచు సత్యము, యదార్థమును గుర్తించుటకు వారిని అనుగ్రహించుగాక!

అక్కడి మస్జిదులలో చాలా మంది ముసల్మానులు ఉన్నారు. వారందరిని ఆ దుష్టుడు పొట్టన పెట్టుకున్నాడు. వారిలో ఉన్న ఒక మహిళ ఇంటర్వ్యూ టీవిలో ప్రసారమైనది. ఆమె అసాధారణ ఓర్పు, సహనమును ప్రదర్శించెను. ఆమె భర్త మరియు 21 సంవత్సరముల నవయువకుడైన కుమారుడు అక్కడే ప్రాణాలు కోల్పోయెను. వారు ప్రజలకు సహకరించుచు తమ ప్రాణాలను త్యాగము చేసిరి. ఒక పుణ్యము కొరకు, సదుద్దేశము కొరకు వారు ప్రాణాలర్పించిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! ఇదెంతో విచారకరమైన సంఘటన. అక్కడి ముస్లిములు కూడ ఎంతో ఓర్పు, సహనమును పాటించిరి. ఒక ముస్లింతో ఈ విధముగానే ఆశించబడును. ఇలాగే ఒక ముస్లిం వ్యవహరించవలెను. కాని కొందరు తీవ్రవాద ముఠాలు మేము ప్రతీకారము తీసుకుంటామని ప్రకటించిరి. ఇది చాలా పెద్ద తప్పిదము. ఇలా జరిగినచో శత్రుత్వములు కొనసాగుచు పోవును. ఇస్లాంలో గల తీవ్రవాద ముఠాలు కూడ అంతమగును గాక! ఇస్లాం నిజమైన, అందమైన బోధన ప్రపంచములో వ్యాపించుగాక! ముస్లిములలో అధికులే గాక అందరు ఈ కాలపు ఇమామ్‌ను స్వీకరింతురు గాక! ఫలితముగా అందరు ఏకమై ప్రపంచములో ఇస్లాం యొక్క నిజమైన, అందమైన బోధనలను వ్యాపింపజేయుదురు గాక!.

నమాజుల తర్వాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు కూడ చదివింతును. మొదటి జనాజ మౌలానా ఖుర్షీద్ అహ్మద్ అన్వర్ గారిది. వీరు ఖాదియాన్‌లో వకీలుల్ మాల్ తహ్రీకె జదీద్‌గా సేవలందించిరి. 19 మార్చి తేదీన 73 సంవత్సరముల వయసులో వీరు మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون అల్లాహ్ తఆలా కృపానుసారము

వసియ్యత్ చేసిరి. చాలా కాలము నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుచుండిరి. కాని ఎంతో సహనము, ధైర్యము, సంకల్పముతో ఆ వ్యాధిని ఎదురించిరి. తీవ్ర వ్యాధిగ్రస్తుడైనను, శక్తిహీనుడైనను వాటిని లెక్క చేయకుండా తమ విధులను నిర్వర్తించుటలో ఎలాంటి నిర్లక్ష్యము వహించలేదు. క్రమం తప్పకుండా కార్యాలయానికి వచ్చేవారు. తమ సమర్పణను చివరి శ్వాస వరకు సాధ్యమైనంత వరకు గొప్పగా నిర్వహించిరి. అంతే గాక హక్కును ఎలా చెల్లించవలసి యుండెనో అలా చెల్లించారని నేను భావించుచున్నాను. వీరు అబ్దుల్ అజీజ్ దర్వేష్ ఖాదియాన్ మరియు రయిసా భేగం సహెబాల కుమారుడు. పండి బుటియా ప్రాంతానికి చెందిన వారు. వారి కుటుంబములో అందరికన్న ముందుగా వారి తండ్రిగారికి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. బైఅత్ చేసిన తరువాత వారి తాతా గారు వారిని చాలా హింసించిరి. అందువలన వారు ఖాదియాన్‌కు ప్రస్థానం చేసి శాశ్వతముగా ఖాదియాన్‌లోనే స్థిరపడిపోయారు. ఖుర్షీద్ అన్వార్ గారి బాల్యం గౌరవనీయులైన అనుచరుల మరియు దర్వేషానే ఖాదియాన్ సాన్నిహిత్యంలో గడిచినది. వీరు తాలీముల్ ఇస్లాం హైస్కూల్ నుండి 10వ తరగతి పూర్తి చేసిరి. ఆ తరువాత మదర్సా అహ్మదియ్యలో ప్రవేశం పొందిరి. 1967వ సం॥లో వీరు మదర్సా అహ్మదియ్యలో మౌల్వీ ఫాజిల్ కోర్సును పూర్తి చేసినారు. మదర్సా అహ్మదియ్యలోనే మొదటి నియామకం ఒక ఉపాధ్యాయుడిగా జరిగింది. 1982లో మేనేజర్ బదర్ కూడ బాధ్యతలు చేపట్టారు. కొంత కాలం ఎడిటర్‌గా కూడ బాధ్యతలు చేపట్టారు. 1989వ సం॥లో నాజిమ్ ఇర్షాద్ వఖ్ఫే జదీద్ ఖాదియాన్‌గా సేవలందించిరి. అదే విధముగా నాయిబ్ నాజిర్ ఇషాఅత్, సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్‌గా, నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఆమద్‌గా కూడ బాధ్యతలు చేపట్టు భాగ్యమును పొందినారు. 2006లో నేనే వారిని వకీలుల్ మాల్ తహ్‌రీకే జదీద్ నియమించాను. ఆ పదవిలోనే వీరు చివరి క్షణాల వరకు తమ బాధ్యతలను నెరవేర్చుతూ వచ్చారు. అదే విధముగా ఎన్నో కేంద్రీయ కమిటీలకు సదర్‌గా, సభ్యులుగా కూడ వ్యవహరించారు. నిర్వాహణ శైలి వారిలో చాలా బాగా గలదు. విశాల దృక్ఫథంతో, పూర్తి సామార్థ్యలతో తమ బాధ్యతలను నిర్వహించారు. తహ్‌రీకే జదీద్ చందాలో భారత్ చాలా వెనుకబడి యుండేది. దాని స్థానమును వీరు పటిష్టము చేసిరి. ఇందుకై చాలా ప్రయత్నించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన, త్యాగాల స్ఫూర్తితో తహ్‌రీకే జదీద్‌ను చాలా ముందుకు తీసుకవచ్చారు. జమాఅత్ ధన విషయంలో చాలా జాగ్రతలు పాటించేవారు. ఎంతో పొదుపుగా ఖర్చు చేసేవారు. విజ్ఞాన సామర్థ్యం కూడ చాలా గలదు. వీరి వ్యాసాలు చాలా గొప్పగా ఉండేవి. చాలా సంవత్సరముల వరకు బదర్ పత్రికకు ఆమోధయోగ్యమైన సంపాదకీయాలను అందించినారు. బదర్ పత్రికలో వీరి వ్యాసములు ఎంతో ధార్మిక పరిజ్ఞానముతో ఉండేవి. వీరి ఉర్దు భాష ఎంతో అనర్గళముగా, భావ వంతముగా ఉండేది. హైద్రాబాద్ దక్కన్‌లో వ్యాస రచనల పోటిలు నిర్వహించబడేవి. ఇదారయే తఅమీరే మిల్లత్ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రపై ఒక వ్యాస రచన పోటిని నిర్వహించిరి. ఆ పోటిలో వీరు పాల్గొనగా వీరికే ప్రథమ బహుమతి లభించింది. ఇది 40 సంవత్సరాల క్రితం నాటి విషయం. వయస్సులో ఉండగా పోటిలో పాల్గొన్నారు. వీరు చాలా సుగుణాలను కల్గియున్నారు. అందరితో కలిసిపోయేవారు, ఆతిథ్య మర్యాదస్తులు, అలుపెరుగని శ్రమజీవి. జల్సా సాలానకు ముందుగానే అతిథుల కోసం చాలా గొప్పగా ఏర్పాట్లు చేసేవారు. తక్కువ సౌకర్యాలు ఉన్నప్పటికి ఎంతో అద్భుతమైన ఆతిథ్యంను అందించేవారు. సలహాదారుడు కూడ. పేదల సానుభూతి పరుడు. ఉన్నత అధికారుల పట్ల చాలా వినమ్రతగా వ్యవహరించేవారు. ఖిలాఫత్ తో చాలా గొప్ప అనుబంధమును కల్గి ఉండేవారు. వీరు సుమారుగా 52 సంవత్సరాల పాటు సేవలందించారు. వీరికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. వారి కుమారుడు లండన్‌లో ఉన్నాడు, ఒక కుమార్తె అమెరికాలో ఉండగా, మరొక కుమార్తె ఖాదియాన్‌లో గలదు.

వారి అల్లుడు ఖాలిద్ అహ్మద్ అలాదీన్ ఇట్లు వ్రాసిరి. అనారోగ్య సమయములో విశ్రాంతి తీసుకోవాలని వారికి చెప్పినచో చివరి శ్వాస వరకు సేలందించుచు అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరు కావాలనేది నా కోరిక అని వీరు సమాధానమిచ్చేవారు. ఈ ప్రతిజ్ఞను వారు పూర్తి చేసిరి. వారి నాయిబ్ సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్ ఇట్లు వ్రాసిరి. వారి విద్యాభ్యాస సమయం నుండే వీరితో పరిచయం గలదు. అనేక కార్యక్రమాలలో వీరితో పని చేయు భాగ్యము వారి శిష్యుడికి లభించినది. వీరు నాయిబ్ నాజిర్ బైతుల్ మాల్ ఆమద్‌గా బాధ్యతలు నిర్వహించుచున్న కాలంలో చాలా కాలం వరకు నాతో ఎంతో చక్కగా ఉండేవారు. చాలా విధేయులు, కష్ట జీవి, నిజాయితీపరులు, ఆర్థిక విషయాలను చాలా క్షుణ్ణంగా పరిశీలించేవారు. వారిని వకీలుల్ మాల్‌గా నియమించబడినప్పుడు తహ్‌రీకె జదీద్ బడ్జెట్ కొన్ని లక్షలలో ఉండెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడది కోట్లకు పరుగెత్తినది. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పుణ్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా వారి పిల్లలను అనుగ్రహించుగాక!

రెండవ జనాజ నాయిబ్ అమీర్ ఫిజి తాహిర్ హుసేన్ మున్షీ గారిది. 5 మార్చి తేదీన 72 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. اناللہواناالیہراجعون ఫిజి జమాఅత్‌నకు సుదీర్ఘ కాలము నుండి సేవలందించు చుండిరి. చాలా కాలము వరకు నాయిబ్ అమీర్‌గా సేవలందించుటకు వారు అనుగ్రహము పొందిరి. చాలా సత్యవంతులు, దుఆ చేయువారు, వినమ్రులు, విశ్వసనీయులైన వ్యక్తులు. అల్లాహ్ తాలా కృపానుసరం వీరు మూసీ. వీరు తమ జీవితంలోనే హిస్సా జాయిదాద్ (ఆస్థిలో భాగం)ను చెల్లించినారు. వీరు తమ జ్ఞాపకముగా ఒక కుమారుడిని, ఒక కుమార్తేను విడిచి వెళ్ళినారు. ఈ ఇరువురు పిల్లలు అహ్మదియ్యత్‌ను స్వీకరించలేదు. వీరు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఫిజి విద్యాశాఖలో చాలా పేరు గడించారు. కాలేజ్‌కు ప్రిన్సిఫల్‌గా కూడ వ్యవహరించారు. మినిస్ట్రి ఆఫ్ ప్రిన్సిఫల్‌లో వీరు విద్యాశాఖాధికారిగా పనిచేసిరి. ఆ తరువాత పదొన్నతి లభించడం వలన డిప్టి డైరెక్టర్ విద్యాశాఖాధికారిగా నియమించబడిరి. ఆ పదవిలోనే 1999లో పదవి విరమణం పొందిరి. తరువాత కాలంలో ప్రభుత్వం వారిని మరల నియామకం కల్పించెను. పబ్లిక్ అకౌంట్ కమిటికి సభ్యుడిగా నియమించెను. కొంత కాలం వరకు అక్కడ కూడ పని చేసెను. కాని అనారోగ్య కారణం వలన అక్కడి నుండి తిరిగి వచ్చెను. వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విధానమును గూర్చి నసర్ వాంగా జమాఅత్‌కు చెందిన సదర్ గారు హామిద్ హుస్సేన్ గారిలా తెల్పిరి. మున్షిగారి మొదటి నియామకం 1968లో


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

నసర్ వాంగా ప్రైయిమరి స్కూల్‌లో జరిగినప్పుడు నేను ఆ స్కూల్‌కు సేక్రటరిగా బాధ్యతలు నిర్వర్తించు చుంటిని. ఫలితముగా వారితో నాకు స్నేహం కుదురింది. మేము చాలా సమయం కలసి గడిపేవారము. జమాఅత్ పట్ల వ్యతిరేకత ఉన్నప్పటికి జమాఅత్ విషయాలను వినేవాడు, చర్చించేవాడు. వీరు సున్ని జమాఅత్‌కు చెందినవారు. మున్ని గారి కుటుంబ సభ్యులందరు సున్ని వర్గీయులే. వీరు చర్చల కోసం తమ మౌల్వీ సాహెబ్‌ను ఎప్పుడు పిలిచినను అతడు నిరాకరించేవాడు. అందుకు వీరు చాలా బాధ పడేవారు. తరువాత కాలంలో అల్లాహ్ తాలా వారిపై చాలా అనుగ్రహాలను కురిపించెను. అలా వారికి వర్తమాన ఇమాంను స్వీకరించు భాగ్యము కూడ లభించినది. మరల హామిద్ హుస్సేన్‌గారే ఈ విధముగా తెల్పిరి. వారికి ఏ విధముగా పకారమునకు కృతజ్ఞత చెల్లించుకునే భాగ్యము ఈ విధముగా లభించినది. ఒకసారి మున్ని గారు ఖాదియాన్ నుండి తిరిగి వచ్చిన తరువాత నాతో ఇట్లనిరి. నేను బైఅతు ద్దుఆలో నీ కోసం కూడ దుఆ చేశాను. అల్లాహ్ తాలా నీ ద్వారా నన్ను ఈ స్థానమునకు చేర్చెను. అనగా వారి ద్వారానే అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందిరి. కావున ఈ వ్యక్తి నాపై చాలా ఉపకారమును చేసెనని వారు బైఅతు ద్దుఆ కు వెళ్ళినప్పుడు వారి కొరకు దుఆ చేసిరి. ఉపకారి కొరకు ఇలా దుఆ చేయాలనే ఆలోచన కూడ ఒక అహ్మదీయుడికే వచ్చును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాహుల్లాహ& తాలా వారిని ఫిజికి నాయిబ్ అమీర్‌గా నియమించిరి.

నయీమ్ ఎక్బాల్ ముబల్లిగ్ సిల్‌సిలా గారు ఇలా వ్రాసిరి. ఎంతో వినయం గలవారు. ఖిలాఫత్ పట్ల చాలా విశ్వసనీయ సంబంధము కలిగి వుండిరి. ఖిలాఫత్ గౌరవము, విధేయత గురించి ఇతరులకు కూడ సూచించేవారు. తమ గొప్ప ఆదర్శమును కూడ ఎల్లప్పుడు చూపేవారు. ఏదేని విషయములో విభేదము ఏర్పడినచో ఆ విషయములో ఖలీఫతుల్ మసీహ్ అభిప్రాయము తెలిసినప్పుడు తక్షణమే తమ అభిప్రాయమును విడిచి పెట్టేవారు.

మూడవ జనాజ మాలీ నివాసులైన మూసా సిస్కో గారిది. 15 ఫిబ్రవరి తేదీన మృతి చెందిరి. انااللہوانااليہراجعون నవంబర్ 2012 సం॥లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. 2013 సం॥లో విస్కాసు నగరములో జమాఅత్ రేడియో స్టేషన్ ప్రారంభమైనప్పుడు రేడియో డైరెక్టరుగా, అదే సం॥ సదర్ జమాఅత్‌గా నియమించబడిరి. రేడియో స్టేషన్ ఏర్పాటైన తర్వాత విస్కాసు రీజన్‌లో అనూహ్యంగా వ్యతిరేకత ఎదురైనది. అప్పుడు వారు చాలా వివేకము, సహనము, ఓర్పుతో సమస్యలన్నిటిని పరిష్కరించిరి. బైఅత్ తర్వాత వారు తమను తాము జమాఅత్ పనుల కొరకు సమర్పించిరి. సామూహిక నమాజ్‌తో పాటు తహజ్జుద్ క్రమం తప్పకుండా చదివేవారు. చాలా వినమ్రులు, విశ్వసనీయమైన వ్యక్తులు. ఖిలాఫత్ పట్ల అసాధారణ ప్రేమాభిమానము కలిగి యుండిరి. ఖిలాఫత్ ద్వారా వెలువడే ప్రతి పిలుపును ఆచరించుటలో ముందుండేవారు.

అల్లాహ్ తఆలా వీరందరి స్థాయి అంతస్థులను పెంచును గాక! వారి సంతానము కూడ వారి పుణ్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక!

☆☆☆

ప్రొ॥ *Muhammad Saleem sb.*
9949356387
9949146660
Love for All Hatred for None

**మస్రూర్ హెూటల్**
**టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.**
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

## మసిహ్ మౌఊద్ డే సమావేశం

## జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

అల్లాహ్ తఅలా దయ వల్ల ది॥31-3-2019న జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పశ్చిమ గోదావరి జిల్లాలో మసిహ్ మౌఊద్ డే సమావేషం ఘనంగా నిర్వంచిడం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియ బంగారమ్మ పేట అధ్యక్షత వహించినారు. ఈ సమావేశం తిలావత్ ఖుర్ఆన్ కరీమ్‌తో ప్రారంభించడం జరిగింది. చి॥ షేక్ అజ్హారుద్దీన్ ఖురాన్ పఠణము చేసినారు. అనంతరం చి॥ షేక్ పీర్ నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ) గారు "హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి జీవిత చరిత్ర" అనే అంశంపై ప్రసంగించినారు. అనంతరం రెండవ ఉపన్యాసం ముహమ్మద్ ఇస్మాయిల్ గారు " హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి అవతరణ ముఖ్యోద్దేశం" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం ఈ సమావేశాన్ని దుఆతో ముగించడం జరిగింది.

ఈ జల్సాలో అహ్మదియ్య జమాత్ బంగారమ్మ పేటకు చెందిన సుమారు 25 మంది స్త్రీ, పురుషులు పాల్గోన్నారు.

ఇట్లు
ముహమ్మద్ ఇస్మాయిల్
, మొఅల్లిమ్ సిల్‌సిలా బంగారమ్మ పేట.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

## మసిహ్ మౌఊద్ డే సమావేశం

## జమాత్ అహ్మదియ్య పట్టిసీమ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

అల్లాహ్ తఅలా దయ వల్ల ది॥23-3-2019న జమాత్ అహ్మదియ్య పట్టిసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలో మసిహ్ మౌఊద్ డే సమావేషం ఘనంగా నిర్వంచిడం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియఅధ్యక్షత వహించినారు. ఈ సమావేశం తిలావత్ ఖుర్ఆన్ కరీమ్‌తో ప్రారంభించడం జరిగింది. చి॥ షేక్ ఖలీల్ ఖురాన్ పఠణము చేసినారు. అనంతరం చి॥ షేక్ రహీమ్ నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ)గారు నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి మొహమ్మద్ ఇస్మాయిల్ గారు " హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి అవతరణ ముఖ్యోద్దేశం" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం రెండం ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ)గారు "హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారు అహ్మదియ్య జమాత్ స్థాపణ" అనే అంశంపై ప్రసంగించినారు. అనంతరం ఈ సమావేశాన్ని దుఆతో ముగించడం జరిగింది. ఈ జల్సాలో అహ్మదియ్య జమాత్ పట్టిసీమకు చెందిన సుమారు 25 మంది స్త్రీ, పురుషులు పాల్గోన్నారు.

ఇట్లు
ముహమ్మద్. ఖలీల్ ,
మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ.

| | |
|---|---|
| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer sb, Ameer zila warangal, (Telangana)***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 25 APR 2019 Issue No. 17

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## ఖిలాఫత్ వ్యవస్థ విధేయత, దాని శుభములు

**(గత సంచిక తరువాయి భాగం).**

బరాహీనె అహ్మదియ్య అంగ్లము నాలుగవ భాగమును పరిచయం చేయుచు హుజూరె అఖ్దస్ ఇంకా ఇట్లనిరి.

Barahen-e-Ahmadiyya serves to increase ones certainity in the existence of God and its message is as timely and relevant today as it was over a century ago for the world is increasingly being polarized into extreme systems of belief. One hand we find a growing trend towards atheism while on the other we see an escalation in religious fanatism both of these extremes result from the same malady- A lack in the cognition of God. Therefore it is more critical thanever that mankind recognise its Creator and turn towards to Him to save itself from the dangerous precipice that stand before it. All Ahmadi Muslim should study and reflect upon this magnum opus of the Promised Masiah (as) may it serve as a means not only to help you achieve God's nearness but also to enable you to spread the true message of Islam through the world."

(Barahen-e-Ahmadiyya Part IV)

చివరలో హుజూరె అఖ్దస్ గారి ఒక ముఖ్యమైన ఉపదేశముతో నేను నా ఉపన్యాసమును ముగించెదను.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "ఖిలాఫత్ నిశ్యముగా అల్లాహ్ తఆలా తరపున ఒక వరము. వర్తమాన మాటలను సమినా ఈ అతానా విన్నాము, పాటించినాము అను స్ఫూర్తితో ఆచరించుటయే దీనికి కృతజ్ఞత తెలిపినట్లుండును. ఎందుకనగా వర్తమాన ఖలీఫా ప్రార్థన కూడ విధేయత గొప్ప ప్రామాణికము గల వారి పట్ల ఎక్కువ ఆమోదించబడునను విషయము కూడ యదార్థమే".

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. వర్తమాన ఖలీఫా ఉపదేశములను విని తక్షణమే వాటిని ఆచరించడం మొదలు పెట్టండని నేను కూడ మీకు సూచించుచున్నాను. (అన్సార్ ఇజ్తిమా భారత్ 2016)

వర్తమాన ఖలీఫా పట్ల పూర్తి విధేయత వహించే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఆమీన్.

భాగము – 14

అతిథుల గౌరవ మార్యదలు పాటించుట

1) జల్సా సాలానా సందర్భమున హుజూరె అఖ్దస్ అతిథులకు చాలా మర్యాదలు చేస్తారు. 2015లో తమ జాతిలో చాలా గౌరవు గల ఇషాంతి కింగ్ గారు ఘానా నుండి లండన్ సభకు వచ్చి యుండిరి.

2) కింగ్ వార్షిక సభ వేదిక నుండి ఉపన్యసించవలసి యుండెను. కాని ఒక ఇబ్బంది ఎదురగుచుండెను. కింగ్ వ్యక్తిగత ప్రోటోకాల్ ప్రకారము వారు వేదిక మీద కూడ తమ బూట్లను విడవలేరు. వేదికపైన నామజ్ చదువుతాము. కనుక వేదికపైన బూట్లను ధరించరాదు.

3) కింగ్ కొరకు విడిగా ఒక మైక్రోఫోన్ ఏర్పాటు చేసినచొ వేదికపై రాకుండానే కింగ్ తన బూట్లను ధరించియే ఉపన్యాసము చేయవచ్చునని నిర్వహికులు భావించిరి.

4) నిర్వమకులు ఈ విషయమును తెలుపగా కింగ్ మనోభావాలను దెబ్బతీయకూడదని హుజూరె అఖ్దస్ భావించిరి. కనుక హుజూరె అఖ్దస్ ఒక ప్రియమైన, వివేకవంతమైన మార్గమును సూచించిరి.

5) హుజూరె అఖ్దస్ నిర్వహకులకు ఇట్లు సూచించిరి. వేదిక మెట్ల నుండి వయాస్ వరకు ఒక తాత్కాలికంగా కార్పెట్ వేయండి. తద్వారా కింగ్ బూట్లను ధరించియే నడిచి రాగలడు. ఉపన్యాసము చేయగలడు. ఉపన్యాసము తరువాత ఆ కార్పెట్‌ను తొలగించవచ్చును. ఇలా చేసినచో కింగ్ మనోభావాలకు దెబ్బ తగలదు. నమాజ్ కొరకు కూడ పరిశుభ్రత యుండవచ్చును.

(బుక్ షాప్‌ల పరిశీలన)

బుక్ షాప్‌లను పరిశీలించే సందర్భమున హుజూరె అఖ్దస్ ఇంగ్లాండ్ అమీర్, ఇంచార్జి బుక్ షాప్‌ను "కష్తి నూహ్" మరియు హుజూరె అఖ్దస్ పుస్తకము వరల్డ్ క్రైసెస్ అండ్ పాథ్ వే టు పీస్‌ను క్రొత్తగా డిజైన్ చేసినారు కదా ? దాని క్రొత్త కవర్ రిడిజైన్ ఎలా యున్నదని అడిగిరి..

వారి అభిప్రాయమును హుజూర్ విన్న తరువాత ఇట్లనిరి. "నేను స్వయముగా ఈ రెండు పుస్తకముల కవర్ డిజైన్ చేసినాను".

3) దీనితో మనము చాలా నేర్చుకోవాల్సి యున్నది.

(అ) హుజూరె అఖ్దస్ ఈ పుస్తకమును డిజైన్ చేసినారని హుజూరె అఖ్దస్ ముందే తెలిపినచో వర్తమాణ ఖలీఫాతో అభిమానము ఆ డిజైన్‌ను ప్రశంసించేవారు.

(ఆ) హుజూరె అఖ్దస్ నిరాడంబరత వలన ఇతరుల అసలు అభిప్రాయమును వినదలచిరి.

(ఇ) ఖిలాఫత్ శుభములను చూడండి. వర్తమాన ఖలీఫా ప్రతి దశలో మార్గదర్శనము చేయుచున్నారు. కవర్ డిజైన్‌లో కూడ. అల్‌హందుల్లాహ్.

---

1) ఆబిద్ ఖాన్ గారు తన ఒక సంఘటనను ఇట్లు తెలిపిరి. వారి గృహములోని ఒక పెద్ద సీసా కిటికి పొరుగు బాలలు ఫుట్ బాల్ అడుచుండగా పగులగొట్టిరి. 2) పొరుగింటి వారి కొడుకు ఆబిద్ ఖాన్ గారి భార్యతో క్షమాపణ కోరెను. తన కొడుకు పాకెట్ మనీ నుండి కట్ చేసి ఆ సీసా డబ్బులు ఇస్తానని వాగ్దానమే చేసెను. 3) వారు క్షమాపణ కోరి డబ్బులు ఇస్తానని వాగ్దానము చేసినందున ఆబిద్ ఖాన్ గారు సంతోషంగా యుండిరి. 4) ఆబిద్ ఖాన్ గారు ఈ సంఘటనను మొత్తం హుజూరె అఖ్దస్ కు వినిపించిరి. ఈ సంఘటనను పూర్తిగా వినన తరువాత ఆబిద్ ఖాన్ గారితో హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"మీరు ఆ బాలునితో లేదా ఆ కుటుంబముతో ఒక్క పైసా కూడ తీసుకోకూడదు".

అనంతరం హుజూరె అన్వర్ మరల ఇట్లనిరి. "మీరు తమ పొరుగువారికి, ఆ బాలునికి ఇట్లు చెప్పండి. ఇస్లాం అందరిని ప్రేమించుమని, ఇతరుల హక్కులు చెల్లించాలని ఇస్లాం మాకు బోధించును. తమ హక్కును త్యాగము చేయుము, ఇతరులకు ప్రత్యేకంగా పొరుగువారికి లాభము కలిగించుమని ఇస్లాం మాకు నేర్పించును. తమ పొరుగింటి వారికిట్లు చెప్పమని మరల హుజూరె అఖ్దస్ సూచించిరి. "తమ పొరుగింటి వారి ప్రేమ గురించి మనకు ఇస్లాం నేర్పిన ప్రకారము నేను మీతో డబ్బులు తీసుకోవడం అసాధ్యము". (సీసా పగులగొట్టిన డబ్బులు)

8) మరల ముజూరె అఖ్దస్ ఇట్లనిరి. "తమ పొరుగువారికి చెప్పుము. ఇతరులకు సహకరించుట, వారితో సత్ప్రవర్తనతో వ్యవహరించుట ఇదే ఇస్లాం. మీడియాలో చూచుచున్నది, వినునది ఇస్లాం కాదు".

(9) మరల హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. అయినను డబ్బులిచ్చుటకు వారు పట్టుబట్టినచో ఇట్లనుము. ఏదేని చారిటిలో ఇవ్వండి. ఒక అవసరమున్న వ్యక్తి అవసరము పూర్తి అగును.

(10) ఆబిద్ కాన్ ఈ విషయమంత తన పొరుగువారికి చెప్పగా వారు చాలా ఆనందపడి, ఎంతో ప్రభావితమైనారు.

(11) ఆబిద్ ఖాన్ గారు తమ పొరుగింటి వారి స్పందనను హుజూరె అఖ్దస్‌నకు తెలుపగా హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "ఇలాగే ప్రచారమునకు ద్వారములు ఏర్పడును".

وآخر دعوانا ان الحمد للہ رب العلمین

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz